జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 342 విశాఖపట్నం శుక్రవారం 26 ఆగష్టు 2022 8 పేజీలు వెల: 5.00

## సామాజిక న్యాయ చరిత్రలో...
# ఇది సరికొత్త అధ్యాయం

### వైఎస్సార్ నేతన్న నేస్తం నాల్గవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్



కృష్ణా జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: ఈ దేశ స్వాతంత్ర సమరాన్ని ఒక మగ్గం మార్చేసిందని, అలాంటిది మగ్గం నేసే నేతన్నలకు అండగా తమ ప్రభుత్వం నిలబడుతోందని ముఖ్యమంత్రి వైఎన్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాలకూ ప్రాధాన్యత ద్వారా సామాజిక న్యాయంలో సరికొత్త అధ్యయానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సీఎం జగన్ తెలిపారు. గురువారం పెడన వద్ద వైఎస్సార్ నేతన్న నేస్తం నాల్గవ విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేనేత రంగానికి అండగా నిలవలేదని, నేతన్నల జీవితాలను తన పాదయాత్రలో గమనించా గనుకే అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్న నేస్తం పథకం తీసుకొచ్చానని సీఎం జగన్ చెప్పారు. ఇప్పటివరకు వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా లబ్ధిదారులకు రూ. 776.13 కోట్లు సాయం అందించామని ఆయన గుర్తు చేశారు. ఈ నాలుగేళ్లలో ప్రతి కుటుంబానికి ఏడాది రూ.24 వేల చొప్పున.. ఇప్పటిదాకా రూ.96 వేలు సాయం అందించామని, లంచాలకు అవకాశం లేకుండా నేరుగా ప్రభుత్వ సాయం అందిస్తున్నామని ఆయన అన్నారు. వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ నేతన్న పథకం ద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకు నేతన్నల సంక్షేమం కోసం రూ.2,049 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, గతంలో ఏ ప్రభుత్వం ఇంతలా సాయం అందించలేదని సీఎం జగన్ తెలిపారు.

ఇంకా ఆయన ఏమన్నారంటే..


ఈ ప్రభుత్వం వచ్చాక నేతన్నల ఆదాయం మూడు రెట్లు పెరిగింది. ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం. చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా మార్కెటింగ్ చేస్తున్నాం. ఇవాళ 80,546 మంది నేతన్నలకు రూ.193.31 కోట్లు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క చేనేత మాత్రమే కాదు.. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్నాం. చంద్రబాబు పవర్‌లో ఉన్నప్పుడు ఒకే వర్గానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం చేసిన ప్రభుత్వం మాది. కేబినెట్‌లో 70 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే. మూడేళ్లలో నలుగురు బీసీలను రాజ్యసభకు పంపాం. శాసన మండలి సీట్లను బడుగు, బలహీన వర్గాలకే ఇచ్చాం. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేశామని సీఎం జగన్ తెలిపారు.

## కుప్పం చరిత్రలో...
# ఇదొక బ్లాక్ డే..
### చంద్రబాబు



కుప్పం, ప్రజాపాలన ప్రతినిధి: కుప్పం చరిత్రలో ఇదొక బ్లాక్ డే అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న చంద్రబాబు అన్న క్యాంటీన్ వద్ద మాట్లాడుతూ..ఈ రోజు కుప్పం చరిత్రలో ఒక చీకటి రోజన్నారు. అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ను ధ్వంసం చెయ్యడం నీచమన్నారు. వీధికొక రౌడీని తయారు చేసి ప్రజలపైకి ఉసిగొల్పుతున్నారన్నారు. పోలీసులు సరిగా ఉండి ఉంటే అన్న క్యాంటీన్ ను ఇలా ధ్వంసం చేసేవారా అన్నారు. ఎస్పీ ఎక్కడ ఉన్నాడు..ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. మా వాళ్లు కూడా దాడులకు దిగితే ఏం చేస్తారని అన్నారు. మీకు 60 వేల మంది పోలీసులు ఉంటే మాకు 60 లక్షల మంది కార్యకర్తలు ఉన్నారన్నారు. పక్కనే పోలీస్ స్టేషన్ ఉన్నా దాడి చేశారు.మరి పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా.పోలీసులు ఉంది మాపై దాడులు చెయ్యడానికా? అని అడిగారు. అన్న క్యాంటీన్ పై దాడి చేసిన వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లకుండా ఇంటికి తీసుకువెళతారా ? అన్నారు. మూడేళ్లుగా జరుగుతున్న గ్రానైట్ అక్రమాలను ప్రశ్నించి అడ్డుకున్నాం..బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్నామన్నారు. మూడేళ్లలో అనేక చోట్ల తన పర్యటనలకు అడ్డంకులు సృష్టించారు. కోర్టు కూడా చీవాట్లు పెట్టిందన్నారు. అప్పుడే పోలీసు వ్యవస్థ చచ్చిపోయింది. తమ ఇంటికి వచ్చిన రౌడీలకు ప్రమోషన్ ఇచ్చి జగన్ మంత్రులను చేశాడన్నారు. దాడులు చేసి భయపెట్టి గెలవాలి అనుకుంటున్నారు.. ఇలాంటి దాడులకు టీడీపీ భయపడేది లేదన్నారు. పోలీసుల దాడిలో గాయపడ్డ కార్యకర్తను ప్రజలకు, మీడియాకు చూపించి ప్రశ్నించారు టీడీపీ అధినేత. వైసిపి, పోలీసులపై న్యాయ పరంగా పోరాడుతా రాజకీయంగా కూడా పోరాడుతానన్నారు. కొందరు పోలీసులు కంటే బ్రిటిష్ వాళ్లే నయం అనిపించిందన్నారు. వాళ్ల ప్రవర్తన అలా ఉందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే వారి ఇంటి వరకు రౌడీలు వస్తారు. చైతన్య వంతంగా ఉండి పోరాడాలన్నారు.

### రోడ్డుపై బైఠాయించిన చంద్రబాబు



టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్నారు. చంద్రబాబు ప్రారంభించాల్సిన అన్న క్యాంటీన్ ను వైసిపి నేతలు, కార్యకర్తలు ధ్వంసం చేశారు. వైసీపీ కార్యకర్తల చర్యలపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రగా ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి అన్న క్యాంటీన్ కు టీడీపీ అధినేత వచ్చారు. అన్న క్యాంటీన్ పై వైసీపీ నేతల దాడిని స్థానిక టీడీపీ నేతలు వివరించారు. వైసీపీ నేతల చర్యలకు నిరసనగా..అన్న క్యాంటీన్ వద్ద రోడ్డుపై టీడీపీ అధినేత చంద్రబాబు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.



### నాపై అనర్హత వేటా?

రాంచీ: తనపై అనర్హత వేటు వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిపాదించిందంటూ వెలువడిన కథనాలపై జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ మండిపడ్డారు. దీనిపై తనకు ఎలాంటి సమాచాంమూ అందలేదని స్పష్టం చేశారు. నివేదికను బీజేపీ తన తొత్తులతో రాయించి ఉంటుందని ఆయన ఆరోపించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేరు మీద ఓ గనుల తవ్వకం లీజు ఉందని, లాభదాయక పదవిని నిర్వహిస్తున్నందున ఆయన శాసన సభ్యత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం అనర్హుడిగా ప్రకటించిందని కథనాలు వెలువడ్డాయి.

## జాతి అభివృద్ధి నిర్మాణంలో..
# శ్రామిక శక్తిదే ప్రధాన పాత్ర: మోదీ




తిరుపతి,ప్రజాపాలన ప్రతినిధి: భారత్ కలలను, ఆశలను నెరవేర్చడం ద్వారా జాతి అభివృద్ధి నిర్మాణంలో దేశ శ్రామిక శక్తి ప్రధాన పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ఈ రకమైన ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వం కోట్లాది మంది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమం కోసం నిరంతరంగా పనిచేస్తోందన్నారు. గురువారం సాయంత్రం తిరుపతి వేదికగా జరిగిన జాతీయ కార్మిక సదస్సును ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు కేంద్ర కార్మిక శాఖ మంత్రి ఎస్.హెచ్ భూపేంద్ర యాదవ్ అధ్యక్షత వహించారు. వివిధ రాష్ట్రాల కార్మిక మంత్రులు, కేంద్ర, రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన కార్మిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సదస్సునుద్దేశించి మోదీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన వంటి పథకాలు కోట్లాదిమంది కార్మికులకు ఎంతోకొంత రక్షణను, భద్రతను కల్పిస్తున్నాయన్నారు. దేశాభివృద్ధికి కార్మికులు చేస్తున్న కృషి, అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపు ఈ పథకాలని మోదీ అభివర్ణించారు. దేశం కార్మికులకు అవసరమైన సందర్భంలో మద్దతుగా నిలిచిందని, అదే సమయంలో కరోనా సంక్షోభం నుంచీ దేశాన్ని గట్టెక్కించేందకు కార్మికులు తమ పూర్తి శక్తియుక్తులను వెచ్చించారన్నారు. దాని ఫలితంగానే నేడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ మరోసారి ఆవిర్భవించిందన్నారు. ఈ ఘనత అధికశాతం కార్మికులకే దక్కుతుందన్నారు. కార్మిక శక్తికి భద్రత కల్పించడంలో ఇ-శ్రమ్ పోర్టల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఏడాది కాలంలోనే దేశంలోని 400 ప్రాంతాలకు చెందిన 28 కోట్లమంది కార్మికులు పోర్టల్‌లో నమోదయ్యారన్నారు. ఇది ప్రత్యేకించి భవన నిర్మాణ కార్మికులు, వలస కూలీలు, గృహ పనివారికి బాగా మేలు చేసిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాల పోర్టళ్ళను ఇ-శ్రమ్ పోర్టల్‌తో అనుసంధానించుకోవాలని రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రులను ఈ సందర్భంగా ప్రధాని అభ్యర్థించారు. బానిస మనస్తత్వాన్ని ప్రతిబించించే ఒకనాటి కార్మిక చట్టాలను రద్దు చేయడంలో గత ఎనిమిదేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం గొప్ప చొరవ చూపిందని మోదీ తెలిపారు.

# ఆప్ ఎమ్మెల్యేల కొనుగోలుకు రూ 800 కోట్లతో స్కెచ్
## బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్



ఢిల్లీ : ఆప్, బీజేపీ మధ్య డైలాగ్ వార్ ముదిరింది. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీకి 40 మంది ఎమ్మెల్యేలు అవసరమని, ఒక్కో ఎమ్మెల్యేలకు రూ 20 కోట్ల చొప్పున ప్రలోభాలకు గురిచేసేందుకు ఆ పార్టీ రూ 800 కోట్లు సిద్ధం చేసిందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఆప్ ఎమ్మెల్యేలతో కలిసి గురువారం రాజ్‌ఘాట్‌ను సందర్శించిన అనంతరం కేజ్రీవాల్ కాషాయ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు.బీజేపీ ఆపరేషన్ లోటస్ విఫలం కావాలని కోరుతూ ఆప్ ఎమ్మెల్యేలు రాజ్‌ఘాట్‌ను సందర్శించి ప్రార్ధనలు జరిపారు. అంతకుముందు కేజ్రీవాల్ అధ్యక్షతన ఆయన నివాసంలో ఆప్ ఎమ్మెల్యేల కీలక భేటీ జరిగింది. ఈ సమావేశానికి 53 మంది ఎమ్మెల్యేలు హాజరై కేజ్రీవాల్ నాయకత్వానికి సంఘీభావం తెలిపారని ఆప్ ప్రతినిధి సౌరవ్ భరధ్వాజ్ వ్యాఖ్యానించారు. భేటీకి హాజరు కాని ఎమ్మెల్యేలతో సీఎం కేజ్రీవాల్ ఫోన్‌లో మాట్లాడారాని వారంతా తుదిశ్వాస విడిచేవరకూ మీ వెంటే ఉంటామని చెప్పారని తెలిపారు.సమావేశానంతరం భరద్వాజ్ విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ పాలసీ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండానే సీబీఐ ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని అన్నారు. సిసోడియా నివాసంపై జరిగిన దాడుల్లో ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని పేర్కొన్నారు. ఢిల్లీలో ఆప్ సర్కార్‌ను కూల్చేందుకు బీజేపీ ఒక్కో ఎమ్మెల్యేకు రూ 20 కోట్లు ఇచ్చేందుకు ఆఫర్ చేసిందని ఆరోపించారు.



# గడ్కరీ ఉద్వాసనతో మారుతున్న లెక్కలు



న్యూఢిల్లీ, ఆగస్టు 25, :నితిన్ గడ్కరీ తిరుగుబావుటా ఎగురవేయనున్నారా? బీజేపీలో చీలిక అనివార్యమా? మోడీ, షా ద్వయం తీరు పట్ల పార్టీలో గూడుకట్టుకున్న అనమతి భగ్గుమంటుందా? ఈ ప్రశ్నలకు పరిశీలకులు ఔననే అంటున్నారు. నితిన్ గడ్కరీకి బీజేపీ పార్లమెంటరీ బోర్డు నుంచి ఉద్వాసన పలికిన తరువాత పార్టీలో పరిణామాలు చాలా వేగంగా మారుతున్నాయని పరిశీలకులు అంటున్నారు. మోడీ, షా ద్వయం పార్టీలో ఎవరినీ సొంతంగా ఆలోచించడానికి కానీ, స్వతంత్రంగా పని చేయడానికి కానీ అవకాశం ఇవ్వడం లేదన్న అసంతృప్తి, అసమ్మతి పార్టీలో గూడు కట్టుకుని ఉన్నాయనీ, అయితే గడ్కరీకి పార్లమెంటరీ బోర్డులో స్థానం కల్పించకపోవడంతో కేబినెట్ లో స్వతంత్రంగా పని చేసే ఏకైక మంత్రిగా, మోడీ విధానాలలోని లోపలను ఎత్తి చూపగలిగే ధైర్యం ఉన్న నాయకుడిగా పేరొందిన ఒకే ఒక్కడికి పొమ్మనకుండా పొగపెట్టేందుకు రంగం సిద్ధమైందని పార్టీ శ్రేణులకు సైతం అవగతమైంది. గడ్కరీ పార్టీలో బలమైన నేతగా, అత్యధికులకు ఇష్టమైన నాయకుడిగా ఎదిగారు. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలలో మోడీ నాయకత్వం పట్ల, ఆయన వ్యవహార శైలి పట్ల అసంతృప్తి బాగా వ్యక్తమైన సమయంలో మోడీకి ప్రత్యామ్నాయంగా ప్రధానిగా గడ్కరీ పేరు పరిశీలనలోకి వచ్చినట్లు కూడా చెబుతారు. పైగా నితిన్ గడ్కరీ నాగపూర్ తో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తి. ఆర్ఎస్ఎస్ నుంచి ఎదిగిన నేత. నీటికీ స్వయం సేవక్ సంఘ్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వ్యక్తి. అటువంటి గడ్కరీకి పార్టీలో ప్రాధాన్యత తగ్గించేయడమంటే.. పార్టీకి సిద్ధాంత పునాదిని వేసిన ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని తిరస్కరించడమేగా పార్టీలోని పలువురు భావిస్తున్నారు. పార్టీ, ప్రభుత్వం రెండూ మోడీ, షా ద్వయమే అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. గతంలో కాంగ్రెస్ ను వ్యక్తిపూజ అంటే విమర్శలు గుప్పించిన బీజేపీలో ఇప్పుడు అదే పరిస్థితి ఉందని బీజేపీలోని ఒక వర్గం గట్టిగా చెబుతోంది. ఈ పరిస్థితుల్లో గడ్కరీకి పార్లమెంటరీ బోర్డు నుంచి ఉద్వాసన పలకడంతో పార్టీలో అసంతృప్తి జ్వాలలు ఎగసి పడుతున్నాయి. గడ్కరీ తన అసమ్మతిని, అసంతృప్తిని వ్యక్తం చేస్తే ఆయనతో గొంతు కలిపేందుకు పార్టీలో చాలా మంది సిద్ధంగా ఉన్నారని పరిశీలకులు అంటున్నారు. అంతే కాకుండా ఇప్పటికే ఖాళీ అయిపోయిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కూడా గడ్కరీ నాయకత్వం కింద పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిస్తున్నాయని అంటున్నారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల తీరు పట్ల మోడీ షా ద్వయం వ్యవహార తీరును గతంలో పలుమార్లు గడ్కరీ తప్పుపట్టిన సంగతిని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా శివసేన విషయంలో మోడీ షా ద్వయం వ్యవహరించిన తీరును గడ్కరీ వ్యతిరేకించారని అంటున్నారు. రాజకీయాలంటే కేవలం అధికారం కోసం వెంపర్లాట మాత్రమే కాదని ఒకింత నిర్వేదంగా వ్యాఖ్యానించిన సంగతి కూడా తెలిసిందే. గడ్కరీ ఎవరు ఔనన్నా కాదన్నా బీజేపీలో కీలక నేత. నంబర్ గేమ్ లో ఉండరు కానీ, ఆయనను కాదనే వారు కానీ కాదని అనగలిగే వారు కానీ ఎవరూ ఉండరు. ఎందుకంటే ఆయన ఆర్ఎస్ఎస్ కు అత్యంత ఆప్తుడు. నాగపూర్ ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో ఆయనకు బోలెడంత పలుకుబడి కూడా ఉంది. గతంలో ఆర్ఎస్ఎస్ మోడీకి ప్రత్యామ్నాయం ఎవరు అన్న ప్రశ్నకు గడ్కరీ పేరే చెప్పింది. మోడీకి రీప్లేస్ మెంట్ ఎవరంటే ఎవరైనా గడ్కరీ పేరే చెబుతారు. అటువంటి గడ్కరీ రాజకీయాలపై వైరాగ్యం ప్రదర్శించారు. ఎందుకొచ్చిన రాజకీయాలు? ఎవరి కోసం అంటూ వేదాంతం వల్లించారు. అదేదో స్వగతంలోనో.. సన్నిహితుల దగ్గర పిచ్చాపాటీ మాట్లాడుతూనో కాదు. ఒక సభలో. అదీ మాజీ పొలిటికల్ లీడర్ గిరీష్ గాంధీ సన్మాన సభలో. గడ్కరీ అంతటి వారు రాజకీయాలపై అంతటి వైరాగ్యం ప్రదర్శించడంతో ఆయన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. అధికార బీజేపీలో బలమైన నాయకుడు ఒక్క సారిగా రాజకీయం అంటేకేవలం అధికార దాహం, పదవీ వ్యామోహం అంటూ వ్యాఖ్యానించే సరికి ఒక్క సారిగా బీజేపీలో కలకలం రేగింది. గడ్కరీ అలా మాట్లాడడానికి కారణమేమిటన్న చర్చ మొదలైంది. రాజకీయం అంటే అధికార దాహం, పదవీ వ్యామోహం అన్న మాటలు ఆయన ఎవరిని టార్గెట్ చేసి అని ఉంటారా అన్న అనుమానాలు ఒక్క సారిగా బీజేపీలోనే కాదు అన్ని రాజకీయ పార్టీలలోనూ కలిగాయి. సామాన్య జనం కూడా గడ్కరీ వ్యాఖ్యలు మర్మమేమిటన్న చర్చల్లో మునిగిపోయారు. కేంద్రంలో బ్రహ్మాండమైన మెజారిటీతో అధికారంలో ఉన్న బీజేపీలో అత్యంత కీలక నాయకుడు ఏమిటీ రాజకీయం కేవలం అధికార వ్యామోహం అంటే ఉలిక్కిపడేవారు అందులోనే ఎక్కువగా ఉంటారు. సమాజి హితం, అభివృద్ధి దిశగా మార్పు, పురోగతి ఇవే రాజకీయాల లక్ష్యంగా ఉండాలని, గతంలో అలాగే ఉండేవని చెప్పిన గడ్కరి ఇప్పుడు రాజకీయాల అర్థం పూర్తిగా మారిపోయిందన్నారు. రాజకీయాలంటే అధికారాన్ని అనుభవించడమే అన్నట్లు ప్రస్తుత పరిస్థితి తయారైందనీ, అందుకే తాను రాజకీయాలలో కొనసాగుతూ ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తూ గడిపేయాలా సమాజం కోసం పని చేయాలా అన్న ఆలోచనలో ఉన్నానని చెప్పారు. ఈ వ్యాఖ్యల తరువాతే ఆయనకు బీజేపీ పార్లమెంటరీ బోర్డులో స్థానం గల్లంతైంది. దీనిని బట్టే గడ్కరీ వ్యాఖ్యలు మోడీ, షా ద్వయం భుజాలు తడుముకునేలా చేశాయని అవగతమౌతోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అయితే పార్లమెంటరీ బోర్డులో స్థానం కోల్పోయిన తరువాత కూడా గడ్కరీ తన అసమ్మతి గళాన్ని విప్పడం కొనసాగించారు. పార్టీ ఈ రోజు అధికారంలో ఉందంటే అందుకు వాజ్ పేయి, అద్వానీల కృషి, వేసిన పునాదే కారణమని అన్నారు. నాగపూర్ లో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆయన బీజేపీ జాతీయ స్థాయిలో బలోపేతం కావడానికి వాజ్ పేయి, అద్వానీ వంటి వారే కారణమన్నారు. లోక్ సభలో కేవలం రెండు స్థానాలున్న బీజేపీ ఈ రోజు జాతీయ స్థాయిలో అత్యధిక రాష్ట్రాలలో అధికారం చేజిక్కించుకో గలిగిందంటే అందుకు వారి కృషే కారణమనిపేర్కొన్నారు. వాజ్‌పేయి, అద్వానీ, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వంటివారితోపాటు కార్యకర్తల కృషి కారణంగానే నేడు మోదీ నాయకత్వంలో పార్టీ అధికారంలో ఉందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు ఐదేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల గురించే ఆలోచిస్తారని.. అయితే, దేశాన్ని, సమాజాన్ని నిర్మించాలనుకునే సమాజిక, ఆర్థిక సంస్కర్తలు దూరదృష్టితో ఆలోచిస్తారనీ, వారి విజన్ శతాబ్దం మేలు గురించి కూడా ఆలోచిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ముంబైలో ఒక సదస్సులో వాజ్ పేయి చేసిన ప్రసంగాన్ని గుర్తించారు. 'చీకటి ఏదో ఒక రోజున తొలగిపోతుంది, సూర్యుడు బయటకు వస్తాడు, కమలం వికసిస్తుందని వాజ్ పేయి అన్నారనీ, ఆ రోజు ఆ సదస్సులో తానూ ఉన్నాననీ గుర్తు చేసుకున్నారు. గడ్కరీ వ్యాఖ్యల వెనుక ప్రస్తుత పరిస్థితులు మారుతాయనీ త్వరలోనే మార్పు తప్పదన్న సంకేతం ఉందని పరిశీలకులు అంటున్నారు. ఆ మార్పు తన నాయకత్వంలోనే మొదలౌతుందన్న సంకేతం కూడా గడ్కరీ మాటల వెనుక ఉందని అంటున్నారు రాత్రికి రాత్రి మహారాష్ట్రలో ప్రభుత్వం మారిపోవడం, నిన్నటి దాకా బీజేపీపై విమర్శలతో నిప్పులు చెరిగిన శివసేనలోని ఒక వర్గం బీజేపీతో జట్టు కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని గడ్కరీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రాష్ట్రాలలో అధికారం కోసం మోడీ సర్కార్ వేస్తున్న ఎత్తులు, పన్నుతున్నవ్యూహాలపై గడ్కరీ అసంతృప్తితో ఉన్నారని ఆయన సన్నిహితులు అంటున్నారు. గడ్కరీ రాజకీయ వైరాగ్యం ప్రకటిస్తూ చేసిన వ్యాఖ్యల టార్గెట్ నిస్సందేహంగా మోడీయే అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గతంలో కూడా ఒక సారి గడ్కరీ.. నాయకుడనే వాడు విజయాలకే కాదు పరాజయాలకు కూడా బాధ్యత వహించాలని మోడీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు గడ్కరీ ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన వెంట నడవడానికి బీజేపీలోని ఒక బలమైన వర్గమే కాదు. గడ్కరీ మద్దతుగా నిలవడానికి పలు రాష్ట్రాలలో బీజేపీ యేతర పార్టీలూ సిద్ధంగా ఉన్నాయి. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ గడ్కరీ నాయకత్వాన్ని గట్టిగా కోరుకుంటున్నాయి. ఇక మోడీని గట్టిగా వ్యతిరేకించే పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా గడ్కరీకి మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు పంపారు. బీహార్ సీఎం నితీష్ కుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇలా చాలా మంది ముఖ్యమంత్రులు గడ్కరీ నాయకత్వంలో పార్టీలో చీలిక వస్తే కనుక గడ్కరీకి మద్దతుగా నిలిచేందుకు సదా సిద్ధమన్న సంకేతాలు పంపుతున్నారు. ఈ నేపథ్యంలోనే త్వరలోనే గడ్కరీ తన అసమ్మతి గళాన్ని మరింత గట్టిగా వినిపించే అవకాశాలున్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. పార్టీలో మోడీషా ద్వయం ఆధిపత్య ధోరణికి వ్యతిరేకంగా గడ్కరీతో గళం కలిపేందుకు, కలిసి అడుగు వేసేందుకు బీజేపీలోని ఒక వర్గం సిద్ధంగా ఉందనీ, ఆర్ఎస్ఎస్ కూడా గడ్కరీనే సమర్ధిస్తోందని అంటున్నారు. అదే జరిగితే గడ్కరీ నాయకత్వాన్ని సమర్ధించేందుకు ఎన్డీయే నుంచి వైదొలగిన భాగస్వామ్య పక్షాలే కాదు, ఇప్పటికీ కొనసాగుతున్న పార్టీలూ, బీజేపీని గట్టిగా వ్యతిరేకించే పార్టీలూ కూడా ముందుకు వస్తాయని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే.. మోడీ, షాలకు వ్యతిరేకంగా కమలం పార్టీలో తిరుగుబావుటా ఎగిరే రోజు ఎంతో దూరంలో లేదంటున్నారు. ఆ తిరుగుబాటు గడ్కరీ నేతృత్వంలోనే మొదలౌతుందనీ అంటున్నారు.

## గంగంపాలెంలో గడపగడపకు వైఎస్ ఆర్ సి పి ప్రభుత్వం


### ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



గోకవరం ఆగస్టు 25 ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు వైఎస్ఆర్ ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు గురువారం మండలంలోని గంగంపాలెం ఠాగూర్ పాలెం గ్రామాలలో గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదని అని అడిగి తెలుసుకున్నారు వైయస్సార్ ప్రభుత్వం బడుగు బలహీన పేద వర్గాలకు సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ వైస్ ఎంపీపీ మడికి మైనారు చింతల జనప రెడ్డి బాబు,వరసాల ప్రసాద్, గంగంపాలెం సర్పంచ్ దొడ్డి నాగేశ్వరరావు , అనిల్,లోవరాజు, కసిరెడ్డి సతీష్,సీతా నాగు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## ఐఫోకస్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ప్రారంభం

### ప్రారంభోత్సవ సందర్భంగా ఈనెల 31 వరకు ఉచిత నేత్ర పరీక్షలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న ఐఫోకస్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ సర్వీసురోడ్డులో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పత్రికా సంపాదకులు వేమూరి బలరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అనే ఆర్యోక్తిని ప్రతిఒక్కరూ గుర్తించాలని సూచించారు. నేత్ర సంబంధ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, తరచుగా వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్సలు తీసుకోవాలని అన్నారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఈనెల 31వ తేదీ వరకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఉచిత నేత్ర పరీక్షల కోసం 7503579999, 7502679999 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డాక్టర్ హారిక సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ అకాడమీ కార్యదర్శి పి. లక్ష్మణరావు, ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అన్వేష్, పలువురు వైద్య ప్రముఖులు పాల్గొన్నారు.

## బి.పి మండల్ కు "భారత రత్న" బిరుదును ప్రధానం చేయాలి: బిసిఇఫ్ డిమాండ్




గుంటూరు: వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ పితామహులు,మాన్యశ్రీ బిందేశ్వర ప్రసాద్ మండల్ గారికి కేంద్ర ప్రభుత్వం భారత రత్న బిరుదుతో సత్కరించాలనీ బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుందనీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీ పి.వి.రమణయ్య,రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ యం.వి.ప్రసాద్ తెలిపారు. గుంటూరు నందలి బి.సి.ఎంప్లాయిష్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యలయంలో 104 వ బి.పి.మండల్ జయంతి ఉత్సావాలు జరిగాయి. ఈ సమావేశం నకు అధ్యక్షుడు మేకల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈయన మాట్లాడుతూ మాన్య శ్రీ బిందేశ్వర ప్రసాద్ దేశ వ్యాప్తంగా వెనుకబడిన వర్గాల వారికి ఉపయోగ పడే మండల్ కమీషన్ కు చైర్మన్ గా పనిచేసి రెండు సంవత్సరాల కాలవ్యవధి లోనే రిపోర్ట్ ఇచ్చి,కేంద్రం విద్యా,ఉద్యోగాలో ఓ.బి.సి లకు 27% శాతం రిజర్వేషన్ ఇప్పించారన్నారు. అటువంటి వారిని నేడు మనం స్మరించికోవుటం ఎంతో ఆనందదాయకం అన్నారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి శ్రీ గుంటుపల్లి శివ పూర్ణయ్య మాట్లాడుతూ మాన్య శ్రీ బి.పి.మండల్ అడుగుజాడలో నడవాలనీ బి.సి లకు పిలుపువిచ్చారు. రాష్ట్ర నాయుకులు శ్రీ కట్టెబోయిన నర్ససింహారావు మాట్లాడుతూ బి.సి లకు ఇప్పటి వరకు మండల కమీషన్ రిపోర్టులోని అన్ని అంశాలను అమలు చేయుడం లేదన్నారు. కేంద్ర సంస్థ లో ప్రతిభ ఉన్న బి.సి లకు మెరిట్ లోకి పోనీయకుండ ప్రభుత్వాలు అడ్డగోలు జి.ఓ లు ఇస్తున్నారనీ అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ చిరంజీవాచారి మాట్లాడుతూ బి.సి చైతన్య వంతులై ,బి.సి.వాదం కోసం పాటుపడినప్పుడే,ఆయనకు మనం ఇచ్చే నివాళులు అని అన్నారు అనంతం మాన్యశీ బి.పి మండల్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎన్.ఎస్.ఎస్.ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ కాలేజ్ విద్యార్థుల రక్తదానం



చీరాల, ఆగష్టు 25, ప్రజాపాలన : చదువులోనే కాకుండా, సేవా కార్యక్రమాలలోనూ, కళాశాల విద్యార్థులు ముందుండడం ఆనందంగా ఉందని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వేణుగోపాలరావు అన్నారు. చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో జాతీయ సేవా విభాగము వారి ఆధ్వర్యములో, రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెం ట్ యస్.లక్ష్మణరావు లు,సంయుక్తం గా తెలియజేశారు. చీరాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చినట్లు, కళాశాల ప్రధానఅధ్యాపకులు డాక్టర్. మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ఈ రక్తదాన శిభిరములో 75మంది విద్యార్థులు స్వచ్ఛం ధముగా రక్తదానము చేసినట్లు తెలిపారు. తమ కళాశాలలో విద్యార్థులు చదువులోనే కాకుండా, ఇటువంటి సేవాకార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమన్నారు. రక్త దానం ప్రాణ దానంతో సమానమని, అటువంటి మహత్కార్యములో తమ కళాశాల విద్యార్థులు, పాలు పంచు కోవటం అభినందనీయ మని తెలిపారు. విద్యార్థి దశలోనే ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమని, రక్తదానం చేయటమంటే ప్రాణదానం చేయటమని తెలిపారు. రక్తదానం చేసిన విద్యార్థులకు, చీరాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వారు పశంసా పత్రాలను, కళాశాల యాజమాన్యం చేతుల మీదుగా అందజేసినట్లు, జాతీయ సేవా విభాగము కోఆర్డినేటర్ డి.జ్యోతిస్వరూప్ తెలిపారు. చీరాల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి ఇన్ చార్జి డా. కె.నాగి రెడ్డి మరియు వారి సిబ్బంది ఈ రక్తదాన శిభిరంలో పాల్గొన్నారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్.మొయిద. వేణుగోపాలరావు రక్తదానం చేసిన విద్యార్ధులను ప్రత్యేకంగా అభినందించారు.

## జీవవైవిద్యాన్ని పెంపొందించే మొక్కలను పెంచాలి: ఒంగోలు రేంజ్ సబ్ డి.ఎఫ్.ఓ., సిహెచ్.నాగభూషణం



వేటపాలెం, ఆగష్టు 25, ప్రజాపాలన : అంతరించిపోతున్న మొక్కలజాతులను, ఔషధమొక్కలను, హెర్బల్ మొక్కలను, జీవవైవిద్యాన్ని పెంపొం దించే మొక్కలను పెంచి, సమాజానికి ముఖ్యంగా విద్యార్థులకు, మొక్కల పెంపక ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, గిద్దలూరు డివిజన్, ఒంగోలు రేంజ్, సబ్ డి. ఎఫ్.ఓ.,సిహెచ్.నాగభూషణం అన్నారు. వేటపాలెం మండలం, అక్కాయిపాలెం పంచాయతీ, లక్ష్మీపురం గ్రామంలో, జీవవైవిద్యమండలి గుంటూరువారి సౌజన్యంతో, ప్రొటెక్ట్ సంస్థ నిర్వహిస్తున్న ఐ క్యాప్ నర్సరీని, సబ్ డి.ఎఫ్.ఓ.నాగభూషణం సందర్శించారు. నర్సరీ నిర్వహణ తీరు చాలా బాగుందంటూ,నిర్వాహకులైన ప్రొటెక్ట్ సంస్థ సెక్రటరీ శవనం చంద్రారెడ్డిని, ప్రత్యేకంగా అభినందించారు. కార్య క్రమం లో ఒంగోలు రేంజర్ ఏవి నాగేంద్రరావు, ఎఫ్.ఎస్.ఓ. వై.జాన్సన్, ఎఫ్.బి.ఓ. కె.రాగమ్మ, ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి ఎస్ చంద్రారెడ్డి, కోఆర్డినేటర్ ఎం.శ్రీరామమూర్తి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## జగన్ దిష్టిబొమ్మ దహనం చేసిన సత్తెనపల్లి టీడీపీ నాయకులు



రాజుపాలెం ప్రజాపాలన :కుప్పంలో చంద్రబాబు గారు ప్రారంభించాల్సిన అన్న క్యాంటీన్ పై వైసీపీ గుండాల దాడులు, చంద్రబాబు నాయుడు గారి కార్యక్రమాలను జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, ల డైరెక్షన్లో అడుగడుగునా అడ్డుకుంటున్న వైసీపీ గుండాల దాడులకు నిరసనగా సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ నాయకులు స్థానిక యన్,టి,ఆర్ భవన్ నుండి బయలుదేరి పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద ట్రాఫిక్ నిలిపి నిరసన కార్యక్రమం చేపట్టి లిజగన్ రెడ్డి దిష్టిబొమ్మ తగులబెట్టారులి, జగన్ రెడ్డి పాలనలో రాజారెడ్డి మార్క్ గుండాఇజం గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారని, భూ కబ్జాలు, మైనిగ్ మాఫియా, ఇసుక మాఫియా, మద్యం మాఫియా, లకు రాష్ట్రాన్ని అడ్డాగా మార్చారని. ఇకనైనా తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడులను, దౌర్జన్యాలను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు చిన్నబోయిన వెంకట రాఘవ, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, రాంబో బుడె, భీమవరం మాజీ సర్పంచ్ కొల్లు రామ మల్లేశ్వరరావు, యం, వెంకటేశ్వర్లు, పోతుగంటి నరసింహారావు, గాలి ఆంజనేయులు, టి హనుమంతరావు, స్టార్ సుబాని, షేక్ మీరా హుసేన్, సురేష్, నూర్ బాషా సుబాని, షేక్ సాబిర్, షేక్ నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వారం సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా

### పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .ఆగస్టు 25 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రతి వారం లో ఒకరోజు సచివాలయాలను తనిఖీలు నిర్వహిస్తానని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి అన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి నరసరావుపేట మండలం ఎల్లమంద లో ఉన్న సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది పరస్పర సహకారంతో పనులు సకాలంలో నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. స్పందన కార్యక్రమం లో వచ్చే అర్జీలు పరిష్కారానికై సచివాలయంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎలమంద కు సంబంధించి ఎక్కువగా వీధి దీపాలు ఇతర అంశాలపై వచ్చిన అభ్యర్థులను సకాలంలో సిబ్బంది పూర్తి చేశారన్నారు. ఇంటి పన్నులు కలెక్షన్, కోవిడ్ వ్యాక్సినేషన్ అదే విధంగా మహిళా పోలీస్ విధులను నిశితంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి వారం ఏదో ఒక సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని అందులో బాగా పని చేస్తున్న సచివాలయం తో పాటు పెర్ఫామెన్స్ సరిగాలేని సచివాలయంలో కూడా సందర్శించడం జరుగుతుందని బాగా నిర్వహిస్తున్న సచివాలయం కు సంబంధించి బాగా పని నిర్వహించని సచివాలయం తో బేరీజు వేసుకుని ఎక్కడ లోపం ఉన్నది తెలుసుకొని దానిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎలమంద వద్ద నిర్వహిస్తున్న ఈ - క్రాప్ బుకింగ్ పనితీరును పరిశీలించడం జరిగిందని జిల్లా మొత్తం మీద ఆరు లక్షల ఎకరాలు సాగు భూమి ఉందని అందులో మూడు లక్షల ఎకరాలు మాత్రమే వినియోగం లో ఉన్నదని ఉన్న సాగుభూమిలో 72 ఎకరాలను ఈ- క్రాఫ్ బుకింగ్ చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 15 నాటికి జిల్లాలో అందుబాటులో ఉన్న ఆరు లక్షల ఎకరాలకు ఈ-క్రాఫ్ బుకింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ -క్రాఫ్ లో నమోదు చేసుకునినందువల్ల బహుళ ప్రయోజనాలు న్నాయని వ్యవసాయ వ్యవసాయ అనుబంధ సంస్థలకు సంబంధించి లబ్ధిదారులకు రావలసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి మరియు సచివాలయ సిబ్బంది కమాండ్ కంట్రోల్ అధికారి గోపి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎలమంద గోవిందపురం కాలువను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

## వన్నె చింతలపూడి లో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం ఏర్పాటు



అమలాపురం( ప్రజాపాలన): ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల అనాతవరం వారి డాక్టర్ బి సోమసుందరరావు ఎండి ఆయుర్వేదిక్ ఆద్వర్యంలో అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామంలో క్షత్రియ కమ్యూనిటీ హాల్ వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరాన్ని గ్రామసర్పంచ్ నక్కారాజారత్న నాగవాణి కృష్ణ , సామాజిక కార్యకర్త పశ్చిమాల బాబ్జి ,నండింపల్లి వెంకటరామరాజు (రాంబాబు) మరియు మరియు గ్రామ పెద్దల సహకారంతో ఈమెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ బి సోమ సుందరరావు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంలో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గాలున్నాయని ప్రజలందరూ ఆయుర్వేదం మందులను విరివిగా వాడాలని కోరారు కరోనా కాలంలో కూడా ప్రజలందరికీ ఇమ్యూనిటీ పవర్ ను పెంచే మందులను ఈ ప్రాంతంలో కొన్ని వేల మందికి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు కీళ్ళనొప్పులు గ్యాస్ ట్రబుల్స్ ఇమ్యూనిటీ పెంచెమందులు జలుబు దగ్గు జ్వరం వైరల్ ఫీవర్స్ నడునోప్పులు తలనోప్పి కీళ్ళవాతము చర్మవ్యాదులు తదితర వ్యాదులకు మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కా రాజారత్నం నాగ వాణి కృష్ణ ఎంపీటీసీ సభ్యురాలు పరమట నాగమణి విష్ణు వైస్ సర్పంచ్ యర్రంశెట్టివీరభద్రరావు గ్రామ పెద్దలు భూపతిరాజు రామకృష్ణంరాజు (దొన్నరాజు )పెనుమత్స రామరాజు పోతా బత్తుల సోమేశ్వర రావు పరమట సురేష్ సిపిఎం పార్టీ జిల్లా కాన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, భూపతిరాజు త్రిమూర్తులు రాజు, వైద్యసహయకులు ఎస్ సుదీర్ ,పంచాయితి కార్యదర్శి పి ధనలక్ష్మి పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఈ -పంట నమోదును వేగంగా పూర్తి చేయాలి



కాళ్ళ, ఆగస్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి) :ఈ-పంట నమోదును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం కాళ్ల మండలం పెద్దఆమిరం ప్రాంతంలోని వరి పొలాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తన పొలంలో పండిస్తున్న పంట వివరాలను ఇ-పంట ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు కానిపక్షంలో వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేందుకు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఆర్బికెలు, వ్యవసాయశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతు సాగుచేస్తున్న పంట వివరాలను నమోదు చేసుకునేందుకు సహకారం అందించాలన్నారు. ఇ-పంట నమోదు కాకపోతే ఎదురుకోవాల్సిన ఇబ్బందులపై రైతులలో అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.వో దాసి రాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, సహాయ సంచాలకులు కె.యస్.యస్ శ్రీనివాసరావు, తహశీల్దారు కె.కృష్ణారావు, యం.పి.డి.వో స్వాతి, వ్యవసాయశాఖ అధికారి కె.జయవాసకి, ఆర్బికె సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



పెడన ఆగస్టు 25 ప్రజా పాలన ప్రతినిధి: ముఖ్య మం త్రి జగన్మోహన్ రెడ్డి నాలుగో విడత నిర్వహించిన నేత న్న నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ సా మినేని ఉదయభాను జిల్లా మంత్రులతో కలిసి పాల్గొన్నారు.

## మ్యాక్స్ షోరూంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఆగస్ట్ 25 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో డిపో సెంటర్ నందు మ్యాక్స్ షోరూమ్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీ సామినేని ఉదయభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మ్యాక్స్ వంటి సంస్థలు పట్టణంలో ఏర్పా టు చేయడం ఆనందదాయకంగా ఉందని, చాలా మంది స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు కలిగే ఆవకాశాని ఇటువంటి ప్రవేటు సంస్థలు కల్పించాలని, ఇప్పటికే పట్టణంలో రిలయన్స్ మాల్ ద్వారా చాలా మంది స్థానిక యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించారు అని అలాగే ఇప్పుడు మ్యా క్స్ వంటి షోరూమ్ స్థాపించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఘటనపై భగ్గుమన్న తెలుగుదేశం



నందిగామ ఆగస్టు 25 ప్రజా పాలన ప్రతినిధి:కుప్పం నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ ధ్వంసం చేయడం పై తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘట నపై గాంధీ సెంటర్ నందు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడు తూ పేదవాడికి పట్టెడన్నం పెట్టే ఉద్దేశంతో తెలుగుదే శం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను ధ్వంసం చేయటం పిరికిపంద చర్య ఆమె వివరించారు అమ్మ పెట్టదు అడుక్కు తినివ్వదన్న చందంగా అధికార పా ర్టీ నాయకులు ఉన్నారని ఆమె ఎద్దేవా చేశారురాను న్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజానీకం మిమ్మల్ని గద్దె దింప టం ఖాయమని జోస్యం పలికారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సానుభూతిపరులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దొంగపిండి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు



భీమవరం, ఆగస్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం మండలంలోని దొంగపిండి గ్రామ అభివృద్ధికి ప్రత్యేకచర్యలు తీసుకున్నామని దీనిలో భాగంగానే ఇటీవల ఆగ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. తాను గ్రామంలో ఇంటింటికి తిరుగుతున్న సమయంలో ప్రజల కోరికమేరకు రూ. 22 లక్షల 50 వేల నిధులతో పలు అభివృద్ధి పనులు చేయడానికి గాను నిధులు మంజూరుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందని నాలుగైదు రోజుల్లో నిధులు మంజూరవుతాయని ఆయన తెలిపారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులతో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొంగపిండి గ్రామంలో బొడ్డు హరిశ్చంద్రుడు ఫిష్ ట్యాంక్ నుండి బొడ్డు వడ్డికాసులు ఇంటివరకు రోడ్డుకు మూడు లక్షలు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు రోడ్డుకు రూ. 4 లక్షల 50 వేలు, రేవు వాసుదేవుడు ఇంటి నుండి బొమ్మిడి స్వామి ఇంటి వరకు సిసి రోడ్డు, డ్రైనుకు రూ. 5 లక్షలు, కమి శ్రీను ఇంటివద్ద నుండి ఆంజనేయస్వామి గుడివరకు రోడ్డుకు రూ. 5 లక్షలు, జి.ఎస్. బి నుండి ఆంజనేయస్వామిగుడి వరకు ఐదు లక్షల నిధులను మంజూరు చేసేందుకు ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి గడపగడపకు మన ప్రభుత్వం నిధులు, ముఖ్యమంత్రి అభివృద్ధిపథక నిధులు ఖర్చు చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిఈ స్వామినాయుడు, జేఈ వై.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## న్యాయవాది అక్బర్ అజాన్ హత్యకు నిరసన తెలిపి న బార్ అసోసియేషన్ సభ్యులు



నందిగామ ఆగస్ట్ 25 ప్రజా పాలన ప్రతినిధి:కాకినాడ బార్ అసోసియేషన్ లో న్యాయవాది మరియు పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేస్తున్న ఎం డి అక్బర్ అజాన్ హత్యకు నిరసనగా గురువారం బా ర్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నంఆ ధ్వర్యంలో నందిగామ న్యాయవాదులు విధులు బహి ష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీ నియర్ న్యాయవాదులు సాంబ శివ యాదవ్, ఏ జి పి మట్టా.ప్రసాద్ కాట్రాసత్యనారాయణమందావజ్రయ్య ,దగ్గుబాటి కమలాకర్ రావు, షేక్ దాదా హుస్సే న్, వై వీరబాబు బాబు తదితరులు పాల్గొన్నారు


### మనం గెలవాలంటే

"మన సంస్థలను మనమే నిర్మించుకోవాలి "

బహుజన రాజ్యాధికార స్థాపనకు ప్రజాపాలన పేపర్ ని నియోజకవర్గాల వారీగా కనీసం 10 పేపర్లు అంతకంటే ఎక్కువ పేపర్లు ఆయా నియోజకవర్గాల్లో వెళ్ళేటట్టుగా నాయకులు బాధ్యత తీసుకునేటట్టుగా చేయవలెను.

బాధ్యత తీసుకునే వారికి వారి ద్వారా వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్ లో 60 శాతం వారికి ఇవ్వబడును.

ఈ దిగువన తెలిపిన నాయకులు బాధ్యత తీసుకుంటున్నారు..

మిగిలిన వారు కూడా బాధ్యత తీసుకోగలిగితే మన వాయిస్ వెళ్లి గెలవడానికి సహాయకారిగా ఉంటుంది.

**Sivabhagyarao Bahujan IRS-vrs**
Chairman
**Prajapalana**

Jai puley Jai Bheem Jai bharath

ఈ దిగువ తెలిపిన పార్స్ సభ్యులకు ప్రజాపాలన పేపరు పంపబడును

| S.NO | NAME | DESIGNATION | PLACE |
|---|---|---|---|
| 1 | DR. Guduru Seethamahalaxmi | CWC MEMBER, AP State Incharge PARS | Vizag |
| 2 | Gunji Narasimharao | CWC MEMBER, PARS | Nellor |
| 3 | Dr. P.Paramasivan | State Vice President, Tirupathi & Chittoor PARS | Tirupathi |
| 4 | Nammi Apparao | PARS AP State Co-ordinator | Vijayawada |
| 5 | A. Balaram | AP State Co-ordinator, PARS | Pileru |
| 6 | K.Vara Prasad | AP State Secretary, Retd Teachers Vibhagamu, PARS | Bapatla |
| 7 | S.Tirupal | AP State Secretry,NGO Vibhagamu Ananthapur & Hindupur PARS | Ananthapur |
| 8 | Dasari Shyam Living Stone | Vice President, Retired Teachers Vibhagamu PARS | Bapatla |
| 9 | Kagita Achyut Puley | AP State Secretary Eluru, Machilipatnam PARS | Eluru |
| 10 | Repudi Doraka Vani | State Secretary,Humanrights Vibhagamu, Guntur &Narsaraopeta PARS | Guntur |
| 11 | Jada Vijay Kumar | Parliament President, Retd Employees Vibhagamu, PARS | Ongole |
| 12 | Mundlapati Pichiah | President,Badvel Assembly PARS | Badvel |
| 13 | P.Prakasham | Branch Manager,Sneha MACS Ponnur | Ponnur |
| 14 | Sudheer | Reporter | Narasaraopeta |
| 15 | Ratna Raju | Reporter | Nandigama |
| 16 | A.Punnarao | CEO, SNEHA MACS | Vizag |
| 17 | Ch. Chiranjeevi | Sneha Club, Ex Governor | Vizag |
| 18 | Katikala Ravi Kumar | AP State Co-ordinator, PARS | Guntur |
| 19 | P.Anand | Accounts Assistant Officer, AP Genco | Nellor |
| 20 | Kakani Prasada Rao | Assembly President, PARS | Penamalur |
| 21 | Loda Apparao | Assembly President, PARS | Rajamundry Rural |
| 22 | Stalin Babu | Assembly President, PARS | Prattipadu |
| 23 | Jakkala Krupa kumar | Presidnent of Minority section | Prodduturu |
| 24 | Kamalapuram Kiran | President of Ex.Service Man section | Jammalamadugu |
| 25 | Kommalapati Anjaneyulu | President of Building Construction Union | Kamalapuram |
| 26 | Gollapalli bhaskar | President of Education Vibhagamu | Kadapa Dist |
| 27 | Suneetha | President of Women's Vibhagamu | Pileru |
| 28 | Gangadhar rao Nukasani | Pars | Ongole |
| 29 | Nagendra Nayak | State Secretary of Engineering Vibhagamu | Kadapa |
| 30 | Bima Mahesh | Reporter | Amalapuram |
| 31 | Sri Savarala Ganesh | President of the Unorganized Labor Union | Division Chodavaram |
| 32 | P.Siddartha Ambedkar | Coordinating committee of Youth Associastions | Malkapuram |
| 33 | Ravada Satyanarayana | President of Unorganized sector workers union | Nathavaram |
| 34 | D.siva | Blood donors vibhagamu working president | Thagarapuvalasa |
| 35 | Sri Uppina Valasa Rao | President of youth organization | Srihari puram |

Please contact this No:8886022523 Krishna veni , Appajee 9000621111
(Prajapalana Telugu Daily)

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 26, ఆగష్టు 2022


## 75 ఏళ్ళ దేశ ఆర్థికాభివృద్ధికి మూలం ప్రభుత్వ పెట్టుబడులే

మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత జాతీయోద్యమ స్ఫూర్తితో నిర్మించబడ్డ ఆర్థిక వ్యవస్థను విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడిదార్ల చేతుల్లో పెట్టే విధానాలను వేగవంతం చేశారు. ఇప్పటి వరకు అనేక రంగాల్లో గుత్తాధిపత్యంగా ఉండి దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదిగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ గుత్త పెట్టుబడిదార్లకు ధారాదత్తం చేస్తున్నారు. రాజ్యాంగంలో నిబిడీకృతంగా ఉన్న సామాజిక, మౌలిక, సంక్షేమ తాత్వికతను పూర్తిగా తుడిచివేస్తున్నారు. సంపద పున:పంపిణీ కాకుండా మరింత కేంద్రీకరణకు దారితీసేలా ప్రభుత్వం చర్యలకు వడిగట్టింది. ఈ చర్యలు దేశ సమైక్యత, సమగ్రతలకు తీవ్ర ప్రమాదం తీసుకు రాబోతున్నాయి. వచ్చే ఇరవై ఐదేళ్ళలో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఐదు ప్రతిజ్ఞలు చేయాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రకోట నుండి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ ఐదు ఏంటంటే-అభివృద్ధి చెందిన దేశమే లక్ష్యం, వలసవాద ఆలోచనలను మనసు నుంచి తొలగించడం, మన మూలాలను చూసి గర్వించడం, ఐక్యత, పౌరుల్లో జవాబుదారీతనాన్ని-దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకునే సమయానికి సాధించాలని పిలుపునిచ్చారు. వలసవాద వ్యతిరేక వ్యూహంలో భాగమే 75 ఏళ్ళ భారత ఆర్థిక వ్యవస్థ అనే వాస్తవాన్ని నరేంద్ర మోడీ విస్మరించి వలసవాద ఆలోచనలను తొలగించాలని కొత్త పల్లవి అందుకున్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రభుత్వ పెట్టుబడి మూలాలను దెబ్బ తీస్తూ మన మూలాలను చూసి గర్వించాలని ఉపదేశిస్తున్నారు. 75 ఏళ్ళ దేశ ఆర్థిక వ్యవస్థ పరిణామ క్రమాన్ని పరిశీలిస్తే నరేంద్ర మోడీ దేశాన్ని తిరిగి వలసవాదం వైపు నడిపిస్తున్నారో? లేదా జాతి గర్వించే మూలాల వైపు నడిపిస్తున్నారో అర్ధమౌతుంది. స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారతదేశం పారిశ్రామికంగా అత్యంత బలహీనంగా ఉండేది. ఆనాటి ఆర్థిక వ్యవస్థపై బ్రిటీష్ పెట్టుబడితో పాటు సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడి ఆధిపత్యం చెలాయించేది. వ్యవసాయ రంగం ఫ్యూడల్, సెమీ ఫ్యూడల్ లక్షణాలతో సాంకేతిక, ఉత్పాదక పరంగా అత్యంత పురాతన స్థితిలో ఉండేది. నూటికి 70 మంది వ్యవసాయ రంగం మీదే ఆధారపడి ఉండేవారు. దీంతో స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 50 శాతం వాటా వ్యవసాయ రంగం కలిగి ఉండేవి. పారిశ్రామిక రంగం కేవలం 9.6 శాతం వాటా, మిగిలింది గనులు, ఇతర సేవా రంగాలు కలిగి వున్నాయి. మొత్తంగా చూస్తే భారతదేశ సంపద, సహజ వనరులు, ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థలన్నీ బ్రిటీష్ వారితో పాటు సామ్రాజ్యవాదుల పెట్టుబడిలో ఇరుక్కుపోయాయి. ఈ రెండు పెట్టుబడులు దేశ అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారాయి. ఈ స్థితిలో భారతదేశం స్వతంత్ర శక్తివంతమైన ఆర్థికాభివృద్ధి, పారిశ్రామికీకరణతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఏర్పడింది. ఈ అభివృద్ధి ప్రజల ఆకాంక్షలు, ఆశలు తీర్చేలా, పెద్దయెత్తున ఉపాధి, ప్రజల ఆదాయాలు పెంచేలా ఉండాలని, అలాగే సృష్టించబడే ఉత్పత్తి, సంపద ప్రజల మధ్య సమ న్యాయ పద్ధతిలో పంపిణీ జరగాలని ప్రజలు ఆకాంక్షించారు. ఇది జరగాలంటే దేశ సంపద, సహజ వనరులపై, దేశ ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక వ్యవస్థపై సామ్రాజ్యవాదుల పెట్టుబడులు అంతం చేయాలని భవించారు. దీనికి స్వతంత్ర భారత ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్ద యెత్తున పెట్టుబడులు పెడితేనే సాధ్యమౌతుందనే ఆలోచన చేశారు. ఈ సైద్ధాంతిక ఆలోచనతోనే దేశంలో ప్రభుత్వ రంగానికి పునాదులు ఏర్పడ్డాయి. అంటే సామ్రాజ్యవాదుల చేతుల్లో ఇరుక్కుపోయిన మన ఆర్థిక వ్యవస్థను విముక్తి చేసుకొని ప్రజలందరి ఉమ్మడి ప్రయోజనాలు నెరవేర్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పడ్డాయని భావించాలి. అలాగే సాంకేతిక పరిజ్ఞానం కోసం విదేశీ బహుళ జాతి సంస్థలపై ఆధారపడే స్థితి లేకుండా అన్ని రంగాలు స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సామాజిక సేవలైన విద్య, వైద్యం, మంచి నీరు, విద్యుత్, పారిశుధ్యం వంటివి ప్రజలకు అత్యవసరమైనవి. స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశంలో 90 శాతం ప్రజలకు అందుబాటులో లేవు. విద్యుత్ అనేది అత్యంత ఖరీదైనది గాను, విలాసవంతమైనదిగా ఆనాడు వుంది. వీటిని ప్రజలందరికీ కల్పించాలంటే తప్పనిసరిగా ప్రభుత్వం ఉచితంగానో, సబ్సిడీగానో అతి తక్కువ ధరతోనో అందించాలని నిర్ణయించారు. అలాగే మౌలిక సదుపాయాల రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెట్టి దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలనే తలంపుతో వీటిని చేపట్టారు. వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించటానికి నీటి వనరుల కల్పనకు భారీ నీటి ప్రాజెక్టులు చేపట్టటం, ఎరువుల పరిశ్రమల స్థాపన, అధిక దిగుబడుల వంగడాల కోసం పరిశోధనా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని నిర్ణయించారు. ఆనాటి భారత బూర్జువా పాలక వర్గం ఈ సైద్ధాంతిక అవగాహనను వ్యతిరేకించలేదు. పైపెచ్చు వారి స్వప్రయోజనాల కోసం రాజ్యం యొక్క పాత్ర అన్ని రంగాలలో చురుగ్గా ఉండాలని బలపర్చారు. ఎందుకంటే ఆనాడు సామ్రాజ్యవాద పెట్టుబడికి ప్రత్యామ్నాయ స్థితిలో భారతదేశ ప్రైవేట్ పెట్టుబడి లేదు. వారి వద్ద భారీ పరిశ్రమలు నెలకొల్పేటంత పెట్టుబడులు లేవు. పైపెచ్చు ఈ రంగాల్లో పెట్టుబడులు పెడితే చాలా కాలానికి గానీ లాభాలు రావు. అందువల్ల తక్కువ పెట్టుబడితో తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు వచ్చే మాన్యుఫాక్చరింగ్ రంగాన్ని ఎంచుకున్నారు. అలాగే ప్రభుత్వ పెట్టుబడులతో నిర్మించే భారీ పరిశ్రమలు, మౌలిక సదుపాయాలను ఉపయోగించుకొని బాగా బలపడొచ్చనే వ్యూహంతో రాజ్య పాత్రను సమర్థించారు. ఈ ఆలోచనకు బీజం బాంబే ప్లాన్లో వేయబడింది. స్వాతంత్ర్యం మరో మూడేళ్లలో దేశానికి వస్తుందనే దరిమిలా దేశంలో ఆనాడు అగ్రస్థానంలో ఉన్న జే ఆర్ డి టాటా, బిర్లా, లాల్ శ్రీరామ్, ఆర్దేశిర్ దలాల్ వంటి పారిశ్రామికవేత్తలు సమావేశమై స్వాతంత్ర్య అనంతరం భారతదేశం అనుసరించాల్సిన పారిశ్రామిక విధానం ఎలా ఉండాలనే డాక్యుమెంట్‌ను 1944లో రూపొందించారు. దీనినే టాటా-బిర్లా ప్లాన్ లేదా బోంబే ప్లాన్ అంటున్నారు. ఈ మౌలిక సైద్ధాంతిక అవగాహనకు అనుగుణంగా 1948, 1956 పారిశ్రామిక తీర్మానాలు ఆమోదించబడ్డాయి. ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటుచేశారు. స్టీల్, లోహాలు, యంత్ర పరికరాలు తయారు చేసే భారీ పరిశ్రమలు, ఎరువులు, రవాణా, రసాయనాలు, చమురు, గ్యాస్, టెలి కమ్యూనికేషన్, విద్యుత్, నౌకా నిర్మాణాలు, రవాణా, బొగ్గు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఇలా అనేక రంగాల్లో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టింది. రక్షణ రంగానికి అవసరమైన పరికరాలు, యుద్ధ సామాగ్రి, యుద్ధనౌకలు, యుద్ధ విమానాల నిర్మాణానికి అవసరమైన పునాది 70వ దశకం నాటికి పూర్తి చేయగలిగారు. న్యూక్లియర్ రియాక్టర్ల తయారీ కోసం బాంబేలో బాబా ఆటమిక్ పరిశోధనా కేంద్రం స్థాపనతో ఈ రంగంలో భారత్ సాధించిన శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి మన శాస్త్రజ్ఞులు చాటి చెప్పారు. అలాగే అంతరిక్ష రంగంలో ప్రభుత్వం చూపిన ప్రత్యేక శ్రద్ధ వల్ల 1976 నాటికే ఆర్యభట్ట ఉపగ్రహాన్ని రోదసిలోకి సోవియట్ సహాయంతో పంపించగలిగాము.

## అలయ్ బలయ్ సమాజంలో అగ్గి వద్దు!



ఇంగ్లీషులో గూఢచర్యం కథలూ నవలలూ చదివేవారికీ, స్పై సినిమాలు చూసేవారికీ బాగా తెలిసినమాటే -'ప్లాజిబుల్ డినయబులిటీ'. అంటే నిరాకరణ సంభావ్యత. పక్కదేశంలోకి ఒక గూఢచారిని ప్రత్యేకమైన పనిమీద పంపినప్పుడు, ఒకవేళ అతను పట్టుబడిపోయినా, చనిపోయినా, అతని స్వదేశం అతన్ని పట్టించుకోదు, అతనెవరో మాకు తెలియదన్నట్టుగా మూతిబిగించుకుని కూర్చుంటుంది. రాజకీయ పార్టీలకు కూడా కొన్ని అవసరాలుంటాయి. బాహాటంగా చేయడానికి అదేమంత గౌరవప్రదమైన పని కానప్పుడు, అయినా రాజకీయంగా అవసరం అయినప్పుడు, ఏమంత పెద్ద స్థాయి లేని దూకుడు మనిషికి ఆ పని అప్పజెబుతారు. పని జరిగిపోయాక, గగ్గోలు మొదలవుతుంది కదా, అప్పుడు అతను మా మనిషి కాదనో, మా మనిషే కానీ మా క్రమశిక్షణ ఉల్లంఘించాడనో, అతను మాకు అక్కరలేదు సస్పెండ్ చేస్తున్నాము అనో ఆ పార్టీ చెబుతుంది. ఇట్లా పనులు జరిపించుకుని, ఆ తరువాత వదిలించుకోవడానికి వీలుగా కొందరిని పార్టీలు తమ శ్రేణుల్లో నియమించుకుంటాయి. అవసరాలు ఏర్పడినప్పుడల్లా, ఈ శ్రేణులు నోరుజారడమో, చేయి చేసుకోవడమో చేసేస్తాయి, తరువాత క్రమశిక్షణ చర్యలను స్వీకరిస్తాయి. ఫ్రింజ్ ఎలిమెంట్స్ అంటే కూడా ఈ శ్రేణులే. ఈ మాట ఈ మధ్య తరచుగా వినిపిస్తోంది. ఆ మాటకు అర్థం, ఒక సంస్థలో కానీ, వ్యవస్థలో కానీ చిన్నా చితకా అలగా జనం అన్న మాట. బ్యాక్ బెంచర్స్. అంటే ఆ సంస్థలో, వ్యవస్థలో వారికి పెద్ద ప్రాధాన్యం ఉండదు. కాని, ముఖ్యమైన, నాయకత్వ స్థానంలో ఉన్నవారి కంటె తీవ్రమైన భావాలను వ్యక్తం చేస్తుంటారు. నూపుర్ శర్మ వివాదం సందర్భంగా ఆమెను కూడా ఫ్రింజ్ ఎలిమెంట్ అనే వ్యాఖ్యానించారు. గల్ఫ్ దేశాల నుంచి నిరసనలు వచ్చేసరికి, జాతీయ అధికార పార్టీ అధికార ప్రతినిధి కాస్తా, అప్రధాన వ్యక్తి అయిపోయింది, మా అధికార వైఖరికి ఆమె మాటలకి సంబంధమే లేదని, ఆమె ఒక అల్లాటప్పా కార్యకర్త మాత్రమేనని చేతులు దులుపుకున్నారు. రాజాసింగ్ చేసిన పని ఆయన పనిచేస్తున్న పార్టీకి అధికారికంగా నచ్చలేదు. అందుకని సస్పెండ్ చేసింది. పార్టీ విధానాలకు భిన్నంగా వ్యవహరించినందుకు ఎందుకు బహిష్కరించకూడదో వివరణ ఇవ్వాలని శాసించింది. కానీ, ఆయన సస్పెండ్ అయ్యేదాకా కూడా ఏదో సాదాసీదా కార్యకర్త కాదు, ఫ్రింజ్ ఎలిమెంట్ అసలు కాదు. భారతీయ జనతాపార్టీ తెలంగాణ శాసనసభా పక్ష నాయకుడు! రాజాసింగ్‌కు గట్టి విశ్వాసాలు ఉన్నాయి. పార్టీ కంటె ధర్మం గొప్పది అని ఆయన నమ్మకం. రాజ్యాంగం కంటె మనుస్మృతి గొప్పది అని, గాంధీని చంపిన గాడ్సే దేశభక్తుడు వంటి నమ్మకాలు కలిగిన బిజెపి ఫ్రింజ్ ఎలిమెంట్స్ గురించి మనం ఎప్పుడూ వింటూనే ఉంటాము. ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్కరు ఇటువంటి విభిన్నమైన ప్రకటనలతో సంచలనం సృష్టిస్తుంటారు. రాజాసింగ్ తాను చేయదలచుకున్నదాని గురించి బాహాటంగా చెబుతూనే ఉంటారు. మునావర్ ఫరూఖీ కార్యక్రమం కోసం వేదికను ఇస్తే దాన్ని తగలబెడతానని, ఆ స్టాండప్ కమెడియన్‌ను కొడతానని ఆయన మీడియా ఎదుటే చెప్పాడు. ఆయన దృష్టిలో ఆయన అనుకున్న ధర్మమే అన్నిటికంటె ముఖ్యమైనది కాబట్టి, చట్టం గురించి ఆయనకు పెద్దగా ఖాతరు ఉండదు. ప్రతీకారంగానే వివాదాస్పద వీడియో చేశానని, తాను హెచ్చరించినా వినకపోవడం పోలీసులది, ప్రభుత్వానిది తప్పు అని ఆయన కుండబద్దలు కొట్టారు. తన ధర్మం, తన మనోభావాలు ఈ రెంటికి సంబంధించి మరే అధికారవ్యవస్థను, రాజ్యాంగాన్ని, ప్రజల శాంతియుత జీవనాన్ని ఆయన పరిగణనలోకి తీసుకోరు. అర్ధరాత్రి పూట విడుదలయ్యే ఒక వీడియో ఎంతటి విపరిణామాలకు దారితీయవచ్చునో అన్న ఇంగితం కానీ, ప్రజల ప్రాణాల పట్ల బాధ్యతగా ఉండాలన్న స్పృహ కానీ ఆయన ప్రాధాన్యాలలో ఉండదు. రాజాసింగ్ ప్రతిజ్ఞలు మీడియాలో కలకలం సృష్టిస్తున్నప్పుడు, ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మౌనంగా ఉన్నారు. కల్వకుంట్ల కవితకు సంబంధించిన వివాదం, నిరసనలు, ఘర్షణల గురించి మాత్రమే ఆయన మాట్లాడుతున్నారు. రాజాసింగ్‌ను అరెస్టు చేసినందుకు దీక్షకు దిగుతున్నారేమో అని అనుకునే సందర్భంలో, ఆయన బిజెపి కార్యకర్తలపై టిఆర్ఎస్ కార్యకర్తల దాడికి నిరసన తెలిపే ప్రయత్నం చేశారు. అంటే, ఒకేసారి తెలంగాణలో రెండు రాజకీయ రణవేదికలను బిజెపి నిర్వహించింది. తరువాత, దానిలో ఒకదానినుంచి అధికారికంగా ఎడం జరిగింది. మహమ్మద్ ప్రవక్తను గురించి నేరుగా కానీ, పరోక్షంగా కానీ చేసే వ్యాఖ్యలకు ప్రపంచవ్యాప్తంగా ప్రతిస్పందనలు వచ్చిన అనుభవం ఉన్నది కాబట్టి, రాజాసింగ్‌ను బిజెపి సస్పెండ్ చేసిందా? నిజంగా, రాజాసింగ్ కల్పిస్తున్న పరిస్థితి గురించి బిజెపికి ముందే తెలియదా? రాజాసింగ్ చర్యలకు మైనారిటీ మతస్థుల నుంచి వస్తున్న నిరసన, ఆయనను అరెస్టు చేయాలని వివిధ పార్టీలు చేస్తున్న డిమాండ్, వీటి వల్ల తెలంగాణ సమాజంలో విభజన, సమీకరణ పెరిగి రాజకీయంగా తమకు లాభిస్తుందన్న ఆలోచన ఆ పార్టీకి లేదా? ఇవాళ కాకపోతే, మరి నాలుగు రోజుల తరువాత, ఇదే రాజాసింగ్‌కు పునఃప్రవేశం లభించి, మరో సస్పెన్షన్ దాకా 'ధర్మాన్ని' పరిరక్షించే మాటలు మాట్లాడుతూ ఉండడం కాబోయే వాస్తవంకాదా? అన్ని రాజకీయ పార్టీలలాగే, భారతీయ జనతాపార్టీ కూడా తెలంగాణలో రాజకీయ అధికారం కోసం ప్రయత్నించవచ్చు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రయత్నించిన పార్టీగా బిజెపికి ఆ నైతిక హక్కు, అవకాశం టిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఉన్నట్టే ఉంటాయి. కానీ, జనజీవనాన్ని భయభ్రాంతులను చేసే రాజకీయ చర్యలతో బలం పెంచుకోవాలని ప్రయత్నించడం మాత్రం తెలంగాణ సమాజం హర్షించదు. ఇది ఉత్తరప్రదేశో, గుజరాతో కాదు. కనీసం కర్ణాటక కూడా కాదు. తక్కిన విషయాలు ఎట్లా ఉన్నా, రెండు మూడు దశాబ్దాలుగా తెలంగాణ సమాజం మతసామరస్యంతో మెలగుతున్నది. హిందువులు, ముస్లిములే కాదు, రకరకాల భాషా సమాజాలు, చిన్నచిన్న మత సమూహాలు తెలంగాణలో ఒదిగి జీవిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన రాష్ట్రంగా పేరుతెచ్చుకున్నది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ప్రజల మధ్య ఐక్యతను, సమన్వయాన్ని పెంచింది. ఈ సుగుణాలను నిలుపుకుంటూ ముందుకు పోవాలి. రాజకీయంగా పాలనాపరంగా ప్రజలకు అనేక ఇబ్బందులు ఉన్నాయి. అవినీతిని, దుష్పరిపాలనను, అప్రజాస్వామికతను అంశాలుగా తీసుకుని ప్రజల దగ్గరకు వెళ్లవచ్చు కదా! ఎందుకు సమాజంలో విభజనలను పెంచే వ్యూహాలు పన్నడం? మళ్లీ మళ్లీ అదే మాట అంటున్నారు కెసిఆర్! ధీరోదాత్తులు, మేధావులు, వైతాళికులు మాట్లాడాలట! దేశాన్ని ఉన్మాదం వైపు నెట్టేందుకు ప్రయత్నిస్తున్న అరాచక శక్తులపై గొంతెత్తాలట! మాట్లాడినవాళ్లు దేశంలో ఎటువంటి దుర్మార్గాన్ని ఎదుర్కొంటున్నారో తెలియనిది కాదు. తెలంగాణలో మారుమాటకు అవకాశం లేకుండా చేసి, స్వరాష్ట్రంలో స్వపాలన అనుభవానికి రాకుండా చేసిన ఆధిపత్యధోరణి కెసిఆర్‌ది. ఫిరాయింపులతో ప్రతిపక్షాన్ని నంజుకుతిని, ఇప్పుడు ఎవరో సహాయానికి రావాలని కోరడంలో ఏమి సబబున్నది? టిఆర్ఎస్ అడిగీ అడకముందే ఆత్రుతతో మద్దతు ఇచ్చిన కమ్యూనిస్టులు, కనీసం రాష్ట్రంలో ప్రజాస్వామిక కార్యకలాపాలను స్వేచ్ఛగా అనుమతించాలని షరతు పెట్టినా బాగుండేది! తెలంగాణలో గట్టిగా అడిగేవారికి కఠిన నిర్బంధాలు ఎదురవ్వడంతో, అడగవలసిన, అడగగలిగిన అనేకులు కూడా నోర్లు పడిపోయినట్టు మారిపోయారు. ఉద్యమ సహచరులను అవమానపరచి వెళ్లగొట్టకపోతే, ప్రభుత్వ సహచరులను విశ్వసించక నామమాత్రం చేయకపోతే, అవినీతి ఆరోపణలకు ఆస్కారం ఇచ్చే వ్యవహారాలు లేకపోతే, అందరినీ ఎల్లకాలం అణచిపెట్టగలమని, అవసరమైనప్పుడు ఎవరినైనా కొనుగోలు చేయగలమని అహంకరించకపోతే, కెసిఆర్‌కు, ఆయన పార్టీకి ఇంతటి పరిస్థితి వచ్చేది కాదు. విషాదం ఏమిటంటే, ఈ వ్యవహారసరళి ప్రభుత్వానికి, అధికార పార్టీకి మాత్రమే కాదు, యావత్ సమాజానికే విపత్తు తెచ్చింది. తెలంగాణ సమాజాన్ని కాపాడుకోవలసిన అవసరం, బాధ్యత అయితే ఇప్పుడు పౌరసమాజం మీద ఉన్నది. మతప్రసక్తి లేని రాజకీయాలను మాత్రమే నడపండి, ప్రజల వాస్తవ సమస్యల ఆధారంగా ప్రచారాలు చేయండి, విభజన రాజకీయాలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయకండి అని ఒక సామూహిక విజ్ఞప్తిని తెలంగాణ ఉద్యమ సమాజం అన్ని మతవాద పార్టీలకు చేయాలి. మనోభావాల రాజకీయాలతో ప్రజాజీవితాన్ని బలిపెట్టవద్దని గట్టిగా చెప్పాలి. తమ ఉనికి కేవలం మతమే కాదని, దడి కట్టుకుని మెలగకుండా, సామాజికార్థిక జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి తక్కిన సమాజంతో పాటు, సకల రంగాలలో క్రియాశీలంగా మెలగాలని మైనారిటీలకు విజ్ఞప్తి చేయాలి, వారికి సెక్యులర్ స్థలాలలో ప్రాతినిధ్యం పెంచాలి. అట్లా కాక, పరిస్థితి ఇదే తీరుగా కొనసాగితే, ఎవరూ సభలు పెట్టుకోలేరు, ఎవరూ కాసేపు హాస్యాన్ని ఆస్వాదించలేరు. ఎవరన్నా చనిపోయినప్పుడు కనీసం భగవద్గీతను కూడా వినలేరు. ఏం మాట్లాడాలో, ఏం వినాలో, ఏం తినాలో, ఏం ధరించాలో ఆదేశించే ఫ్రింజ్ ఎలిమెంట్లు పెట్రేగిపోతాయి. పుస్తకాలు రాస్తే ఫత్వాలు జారీ అవుతాయి. నిర్భీత ప్రజాస్వామ్యం మీద హంతకదాడులు జరుగుతాయి. వందలేళ్లుగా అంతులేని వేదనను, పీడనను అనుభవించిన తెలంగాణ, తన పోరాటాల ద్వారా కొన్ని భౌతిక విజయాలను, కొన్ని ప్రజాస్వామిక విలువలను కూడా సంపాదించుకున్నది. ఒక వ్యక్తి, ఒక చిన్న గుంపు, సమాజాన్ని అంతటినీ కల్లోలపరిచే చర్యలతో ప్రజాజీవితాన్ని తిరోగమింపజేయడమే కాదు, సంక్షుభిత పరచగలరు. ఆ సంక్షోభంలో ఆర్తనాదాలే తప్ప నినాదాలు ఉండవు. రాజకీయ నిర్బంధానికి తోడు సాంఘిక దాష్టీకం మనుగడను దుర్భరం చేస్తుంది.

## మద్య నిషేధం మరిచారు

మేం అధికారం లోకి వచ్చాక సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామన్న వై.యస్.ఆర్.సి.పి. ప్రభుత్వం దాని ఊసే మరిచింది. దశల వారిగా క్రమక్రమంగా నిషేధం విధిస్తామని ఎన్నికల ముందు ఊదరగొట్టింది. అది నమ్మి ఎందరో మహిళలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆ పార్టీని గెలిపించారు. అధికారంలోకి వచ్చాక ఆ విషయం మరచి మడమ తిప్పినట్లు అయింది. మద్య నిషేధం చేయకపోగా ధరలు అమాంతం పెంచేసింది. ఇక్కడ ప్రభుత్వం ఒకటి తలిస్తే మరొకటి అయింది. మద్యం ధనికులే కాదు. కూలి, నాలి చేసుకునే పేదలూ సేవిస్తారు. అయితే వచ్చిన డబ్బంతా తాగుడుకు ఖర్చు పెట్టి కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. మేం అధికారంలోకి వస్తే కుటుంబాలను గుల్ల చేస్తున్న మద్యాన్ని దశల వారీగా నిషేధించి అడపడచుల కళ్ళల్లో కాంతి రేఖలు పూయిస్తామని ఎన్నో ఆశలు కల్పించారు. ఇప్పుడు వై.యస్.ఆర్.సి.పి అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు అవుతోంది. మద్యం అనే మాటే ఎత్తడం లేదు. కల్తీ మద్యం తాగి చనిపోయినప్పుడు వివిధ ప్రసార మాధ్యమాలలో ఆ కుటుంబాన్ని చూపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటుందే తప్ప మద్య నిషేధంపై ఎలా అడుగేయాలో ఆలోచించడం లేదు. మాటలతో వచ్చిన ప్రభుత్వం మాట తప్పింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునైనా మద్య నిషేధాన్ని అమలు చేయాలి.



## రక్తం అవసరం అంటున్న ప్రతిసారి రక్తదానం: పోరుమామిళ్ళ రక్త దాతలు గ్రూప్



బద్వేలు ప్రజాపాలన ప్రతినిధి : అత్యవరసంగా వడ్డమాను కు చెందిన లినాగ సుబ్బమ్మలి అను మహిళకు లిబిలి పాజిటివ్ రక్తం అవసరం కాగా విషయం తెలుసుకున్న పోరుమమిల్ల రక్త దాతలు గ్రపు వారు స్పందించి కోటాలపల్లి గ్రామానికి చెందిన పి రామసుబ్బారెడ్డి అను యువకుడి చే రక్తదానం చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ రసూల్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ప్రణాపాయ స్తితి నుండి కాపాడే శక్తి కేవలం రక్తదానానికి మాత్రమే ఉందని తెలుసుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేయడం మానవత్వానికి నిలువుటద్దంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మాలాంటి స్వచ్ఛంద సేవకులకు యువత స్వచ్ఛందంగా చేయూత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల రక్త దాతల గ్రూప్ అడ్మిన్ రసూల్ సేవకులైన అఖిల్ ,మునవార్ తదితరులు పాల్గొన్నారు. రక్త దానం ఇవ్వడం దానంగా భావించవద్దు అది మన సామాజిక బాధ్యతగా గుర్తించుకోండి.

## శాంతి భద్రతలను కాపాడలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం బర్తరఫ్ చేయాలి

**బండారు సత్యానందరావురాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు**




కొత్తపేట( ప్రజాపాలన):రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, ప్రభుత్వం కావాలనే అస్థిర పరిస్థితి సృష్టిస్తుంది. ప్రతిపక్ష నాయకుడు సొంత నియోజకవర్గంలో పర్యటిస్తుంటే అడ్డంకులు కల్పించి చివరకు అన్న క్యాంటీన్ లను అడ్డుకుంటున్న వైనాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విధ్వంసకర తీరుతో రాక్షస పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రతిపక్ష నేతల పర్యటలను సైతం శాంతి భద్రతలకు భంగం కలిగించే రీతిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును కేంద్రం గమనించి చర్యలు చేపట్టాలి. గవర్నర్ తన విచక్షణ అధికారంతో ఈ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేలా సిఫార్సు చేయాలి. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్ లను అడ్డుకోవడం దారుణం. గత టిడిపి ప్రభుత్వంలో 200 చోట్ల అన్న క్యాంటీన్లు ప్రభుత్వం నిర్వహించగా, నేటి ప్రభుత్వం వాటిని రద్దు చేసింది.. తెలుగుదేశం పార్టీ సొంతంగా 16 చోట్ల అన్న క్యాంటీన్ లను నడుపుతూ ఆయా ప్రాంతాల్లో పేదలకు పట్టెడు అన్నం పెడుతుంది. దీనిని చూసి ఓర్వలేని వైసిపి నేతలు క్యాంటీన్లపై పడి దాడి చేయడం పేదలను అవమానించడమే. ఇటువంటి అరాచకాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి పాలించే అర్హత లేదని ప్రభుత్వ తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దివ్యంగుల సమస్యలుపై ముఖ్యమంత్రి జగన్ ని కలిసిన వెంకన్నాయుడు



అమలాపురం( ప్రజాపాలన):కొత్తగా జిల్లా లు ఏర్పాటు చేసిన తరుణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా లో వికలాంగులకు స్కూల్ మరియు హాస్టల్ సదుపాయం కల్పించాలని గురువారం కృష్ణ జిల్లా పెడనవిచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని,అంబేద్కర్ కోనసీమ జిల్లా దివ్యంగుల సంక్షేమ సంగం గౌరవాధ్యక్షులు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వంటేద్దు వెంకన్నాయుడు కలిసి దివ్యాంగుల సమస్యలపైవినతిపత్రం అందజేశారు.

## నిరసన తెలిపిన తెలుగుదేశం పార్టీ



అమలాపురం, ఆగష్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి) :చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్న సమయంలో జరిగిన ఘర్షణలను ఖండిస్తూ అమలాపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాక్షస పాలన అంతమయ్యే రోజు దగ్గర్లోనే ఉందని, ఈప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అయితా బత్తుల ఆనందరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, తిక్కిరెడ్డి నేతాజీ, బొర్ర ఈశ్వరరావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత 360 కోట్ల రూపాయలు జిల్లాకు లబ్ధి చేకూరుతుంది: పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఆగస్టు 25 ( ప్రజా పాలన ప్రతినిధి. )నూతన పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత 360 కోట్ల రూపాయలు జిల్లా విలంబించే కోరిందని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి అన్నారు ."వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం పథకం" కింద వరుసగా నాలుగో ఏడాది నేతన్నలకు రాష్ట్రవ్యాప్తంగా 80,546మంది నేతన్నలకు ఒక్కొక్కరికి 24,000/- రూపాయలు చొప్పున 193.31కోట్ల ఆర్థిక సహాయాన్ని నేడు కృష్ణా జిల్లా,పెడన లో బటన్ నొక్కి లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేసే కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నగదు జమ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి స్థానిక నరసరావుపేటలోని నగరపాలక సంస్థ అతిథి గృహం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివ శంకర్ లో తేటి మాట్లాడుతూ జిల్లా స్థాయి "వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం పథకం" కింద నాలుగో ఏడాది 437 మంది లబ్ధిదారులకు గాను104.88 కోట్ల రూపాయలు నేడు జమ చేయడం జరుగుతుందన్నారు. 2019-20 సంవత్సరానికి గాను 298 మంది లబ్ధిదారులకు 71.52 కోట్లు, 2020 -21 సంవత్సరానికి గాను 270మంది లబ్ధిదారులకు 64.80 కోట్ల రూపాయలు, 2021- 22 సంవత్సరానికి సంబంధించి 373 మందికి వ89. 52 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది అన్నారు. ఏప్రిల్ నాలుగో తారీఖు,2022 న పల్నాడు జిల్లా ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు సుమారుగా 360 కోట్ల రూపాయల మేర జిల్లాకు లబ్ధి చేకూరింది అన్నారు. నేతన్న నేస్తం ద్వారా అందిస్తున్న ఇరవై నాలుగు వేల రూపాయలను సద్వినియోగం చేసుకొని మరింత ఆర్థిక పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో క్లస్టర్ లెవెల్ డెవలప్మెంట్ గా లక్షా 30 వేల రూపాయలు, మరో ముప్పై ఎనిమిది ఇంటి వద్ద షెడ్లు ఏర్పాటు చేసుకునే వారికి 70 వేల రూపాయల వంతున మరియు చిన్న తరహా షెడ్లు 16 కు సంబంధించి 120000 వంతున మంజూరు చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చర్యలు చేపట్టడం జరిగిం దన్నారు. జనవరి మరియు జూలై నెలలో ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గత 40 సంవత్సరాల నుండి సత్తెనపల్లి ఫణిదల చేనేత సహకార సంస్థ కు చెందిన శ్రీ పులివి వెంకట సాంబశివరావు సముచిత రీతిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ డెవలప్మెంట్ అధికారులు శ్రీ నాగమల్లేశ్వరరావు శ్రీ శ్రీధర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం లబ్ధిదారులకు 104.88 కోట్ల భారీ చెక్కును అందజేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు అయిన మాచర్ల మండలం కొత్తూరు కు చెందిన వేద అశ్విని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత దారులకు అందిస్తున్న నేతన్న నేస్తం ద్వారా మంచి ప్రయోజనం లభిస్తుందని, వచ్చిన 24 వేల నగదు ద్వారా మగ్గాన్ని ఆధునీకరించు కోవడం, అవసరమైన ముడిసరుకులు, రంగులు కొనుగోలు చేయడం జరుగుతున్నదని అని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి నేతన్న నేస్తం ద్వారా లబ్ధి చేకూరిందని ఇది ఎంతో ఉపయోగ కరంగా ఉందని ఆమె సంతోషాన్ని వెలిబుచ్చారు.

## అన్నా క్యాంటీన్ పై విధ్వంసం అమానుషం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 25. (ప్రజాపాలన ప్రతినిధి): కుప్పంలో అన్న క్యాంటీన్ పై వైసీపీ రౌడీ మూకల దాడి, విధ్వంస చర్యలు పేదవాడి ఆకలి పై అమానుష దాడి అని ఇటువంటి వైసీపీ నీచ దుష్ట చర్యలను టిడిపి తీవ్రంగా ఖండిస్తుందని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు ప్రకటన ద్వారా అన్నారు. గురువారం కుప్పంలో అన్నా క్యాంటీన్ పై దాడి, చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకునేందుకు వైసిపి దుష్ట శక్తుల అరాచకాలను ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. పేదవాడి ఆకలి తెచ్చేందుకు ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీన్ ను ద్వారా పేదల ఆకలి తీర్చడానికి వీల్లేదని ఫ్యాక్షనిస్ట్ జగన్ రెడ్డి ఆదేశాలతో క్యాంటీన్ ధ్వంసం చేయటంతో పాటు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పర్యటనలు అడ్డుకునేందుకు వైసీపీ శక్తులతో విధ్వంసం సృష్టించటం అప్రజా స్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్ ప్లస్ భద్రతలో ఉన్న మాజీ సీఎం చంద్రబాబు నాయుడునే ఇలా చేయటం చూస్తే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదనేది స్పష్టం అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు కుప్పంలో పర్యటిస్తుంటే పోలీసులు జాగ్రత్తలు తీసుకోకపోవడం ఏమిటనీ ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడు తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జగన్ రెడ్డి ఓర్వలేక ఇటువంటి దుర్మార్గాలకు, దాష్టికాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి విధానాలు అవలంబిస్తే జగన్ రెడ్డి పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు. టిడిపి కి వస్తున్న ఆదరణ చేసి జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుట్టి పిచ్చి పరాకాష్టకు చేరి చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ జగన్ రెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారని, భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. కుప్పంలో జరిగిన దాడి పై కఠిన చర్యలు తీసుకోకపోతే వైసిపి దాడుల పైన తగిన విధంగా పార్టీ యంత్రాంగాన్ని సమయత్వం చేసి తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు పోరాడతానని హెచ్చరించారు.

## చంద్రబాబుపై కుప్పంలో వైసీపీ శ్రేణులు అవలంబిస్తున్న వైకిరి దుర్మార్గం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి): చంద్రబాబుపై కుప్పంలో వైసిపి శ్రేణులు అవలంబిస్తున్న వైకిరి దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి లినల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము ) తీవ్రంగా విమర్శించారు గురువారం విలేకరుల సమావేశంలో నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లి14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, ఏడుసార్లు వరుసగా కుప్పం నియోజకవర్గం నుండి గెలిచి, 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు పట్ల కుప్పంలో వైసీపీ శ్రేణులు అవలంబిస్తున్న వైఖరి చాలా దుర్మార్గం. అధికారం శాశ్వతం మాకు, మేమేం చేసినా చెల్లుద్దనుకుంటే, రేపు మిమ్మల్ని అధికారం పోయిన రోజు బట్టలు ఉప్పదీసి కొట్టే పరిస్థితి వచ్చిద్దన్న సంగతి కూడా రాష్ట్రంలో మీరు గుర్తుపెట్టుకోవాలి.లి ఎవరు అధికారంలో ఉన్నా, అపోజిషన్లో ఉన్నా, ప్రజాప్రస్థానంలో ప్రజలతోని, ప్రజా సమస్యల పట్ల స్పందించే విధానాన్ని అందరూ కూడా గౌరవించాలి. నిన్న చూస్తే చంద్రబాబు గారి పర్యటనలో వైసిపి వాళ్ళు జండాలు కట్టడం, ఈరోజు "అన్నా క్యాంటీన్" ని పడగొట్టడం, మరలా ఈ రోజు పర్యటన్ని అడ్డుకోవడం చూస్తుంటే, ఈ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని రావణకాష్టం లాగా చేస్తున్న సంగతి కూడా ఈరోజు అందరూ చూస్తున్నారని అన్నారు.

## నేతన్న నేస్తం చెక్కును అందించిన కలెక్టర్




భీమవరం, ఆగస్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లాలో వైఎస్సార్ నేతన్ననేస్తం పథకంకింద 2022 - 23 వ సంవత్సరంలో నాలుగో విడతలో అర్హులైన 1017 మంది లబ్ధిదారులకు రూ. 24 వేల రూపాయల చొప్పున 2 కోట్ల 44 లక్షల రూపాయల ఆర్థిక సహాయం జమచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి.తెలిపారు. చేనేత కుటుంబాలకు స్వంతమగ్గం ఆధునికీకరణ, నూలు కొనుగోలుకు తోడ్పాటును అందించేందుకు ఈపథకం ఉద్దేశించబడినదని కలెక్టర్ తెలిపారు. ప్రతీ సంవత్సరం 24 వేల రూపాయల చొప్పున అర్హులైన ప్రతీ చేనేత కుటుంబాలకు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వైఎస్సార్ నేతన్ననేస్తం పథకంకింద 2019 - 20వ సంవత్సరంలో మొదటి విడతలో అర్హులైన 854 మంది లబ్ధిదారులకు 24 వేల రూపాయల చొప్పున 2 కోట్ల 5 లక్షల రూపాయలు, 2020 - 21వ సంవత్సరంలో రెండవ విడతలో అర్హులైన 1067 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 56 లక్షల రూపాయలు, 2021 - 22వ సంవత్సరంలో మూడవ విడతలో అర్హులైన 779 మంది లబ్ధిదారులకు కోటి 87 లక్షల రూపాయల ఆర్థిక సహాయం జమచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం కృష్ణాజిల్లా పెడన నుంచి వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ నేతన్ననేస్తం పథకంకింద అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థికసాయం నేరుగా జమచేసే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. భీమవరం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వైఎస్సార్ నేతన్ననేస్తం పథకంకింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి., చేనేత, జౌళిశాఖ ఎడి కె.అప్పారావు, ఏడిఓ కె. చేతన్ పాల్గొని చేనేత లబ్ధిదారులకు 2.4 కోట్ల రూపాయలు చెక్కును అందచేశారు.

## పూర్వ విద్యార్థుల వాట్సాప్ గ్రూప్ సభ్యుల ద్వారా 10 వేలు ఆర్థిక సహాయం



అయినవిల్లి : ఆగష్టు 25 ప్రజాపాలన ప్రతినిధి.పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామంలో ఈనెల మొదటి వారంలో కొట్టాల రమేష్ రెండు సంవత్సరములు కుమారుడు ప్రమాదవశాత్తు వంట పాత్రలో పడి , శరీరములోని సగ భాగము ఖాళీ ఇంటివద్దనే చికిత్స పొందు తున్నాడు. ఆ బాలుడు కుటుంబానికి , మండల ముక్తేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 సంవత్సరం వాట్సాప్ గ్రూప్ అడ్మిని, మరియు సిరిపల్లి ఉపసర్పంచ్ కుంచే సూర్యప్రసాద్ (నాని) ఆధ్వర్యంలో ఆ గ్రూపు పూర్వ విద్యార్థుల ద్వారా పదివేల రూపాయలు విరాళం ద్వారా సేకరించి నిన్న అనగా 24-08-2022 బుధవారము సాయంత్రం ఏడు గంటలకు అగ్ని బాధితుడు బాలుడు కుటుంబ సభ్యులకు' పూర్వ 2000 సం" విద్యార్థుల వాట్సాప్ గ్రూప్ సభ్యులు, మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పది వేలు రూపాయలు వారికి అందజేసి , వారి కుటుంబానికి, ఆర్థిక సహాయం చేశారు. ఈ వాట్సాప్ గ్రూప్ సభ్యులు గతంలో పలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు , కుంచె సూర్య ప్రసాద్ ( నాని ,) మరియు పూర్వ స్నేహితుల వాట్సాప్ గ్రూప్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలోఆర్ఎంపీ డాక్టర్ ఎలీషా , కుంచే శ్రీధర్, కుంచె సత్యనారాయణ గన్నవరపు శ్రీను, కుంచే చిత్రకుమార్ ,సి హెచ్ బాబు ,జంగా నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో పని చేద్దాం



అమలాపురం, ఆగష్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి): అమలాపురం యూపీఎఫ్ జోన్ లో అందరం ఐక్యమత్యం తో కలసి పని చేద్దాం అని అమలాపురం జోనల్ అధ్యక్షుడు గోలకోటి సత్య ప్రసాద్ జోనల్ పరిధిలో పాస్టర్ లకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అమలాపురం జోనల్ కమిటీ బృందం ఉప్పలగుప్తం మండలంలో చల్లపల్లి, గొల్లవల్లి ,ఉప్పలగుప్తంలలో పలు ప్రాంతాల పాస్టర్ లను కలిసి పలు విషయాలు పై చర్చ జరిపి కమిటీలోనికి ఆహ్వానించారు. అనంతరం అమెరికా యాత్ర వెళుతున్న డేవిడ్ కోమనాపల్లిని జిల్లా కమిటీ జోనల్ కమిటీ సభ్యులు మరియు మండల కమిటీ అధ్యక్షుడు స్పర్జన్ రాజు తదితరులు పాల్గొని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబు ఆఖరికి కుప్పంలో పోరాడాల్సి వస్తుంది: కొడాలి నాని



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 25: చంద్రబాబు ఆఖరికి కుప్పంలో పోరాడాల్సి వస్తుందని మాజీ మంత్రి కొడాలి నాని ఎద్దేవా చేశారు. కృష్ణాజిల్లా గుడివాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆఖరికి కుప్పంలో కూడా పోరాడాల్సిన స్థితికి దిగజారి పోయాడని, పక్క జిల్లాల కార్యకర్తలతో కుప్పంలో అల్లరి చేస్తే ఒనగురెడిది శూన్యమని ఆయన విమర్శించారు. కుప్పంలో ఓటర్ కార్డ్ ,అడ్రస్ లేని చంద్రబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఏ రకంగా సవాలు విసురుతాడని, రాష్ట్రంతో పాటుగా కుప్పంలో కూడా చంద్రబాబు పిడ విరగడ అవుతుందని కొడాలి నాని స్పష్టం చేశారు.

# చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో వై.సీ.పీ రౌడీ మూఖలు రాళ్ళు రువ్వడం పోలీస్ వైఫల్యానికి అద్దం పడుతుంది



అయినవిల్లి:ఆగష్టు 25 . ప్రజాపాలన ప్రతినిధి:జాతీయ తెలుగుదేశం పార్టీ అదినేత మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఆంద్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు గారు ఆయన గెలిచిన కుప్పం నియోజకవర్గం పర్యటనకు వెల్తూ దానిలో బాగంగా అన్నా క్యాంటిన్ సందర్శించడానికి వెళ్ళాల్సి ఉండగా ఆయన పర్యటనపై వై.సీ.పీ. మూఖలు రాళ్ళు రువ్వడం చూస్తే పోలీస్ యంత్రాంగం పూర్తిగా వైవల్యం చెందిదనడాని ఈ సంఘటనే ప్రత్యక్ష సాక్ష్యమని వీర్రాజు అన్నారు.ఒక జాతీయ పార్టీ అదినేత, మాజీ ముఖ్యమంత్రి జెడ్ కేటగిరి బద్రతా వలయంలో ఉన్న నాయకుడులి పర్యటన అదీ ఆయన సొంత నియోజకవర్గలో అంటే పోలీస్ వారు ఎంతో అప్రమతంగా ఉండాల్సింది పోయి ఇంటిలిజెన్సీ విబాగం చంద్రబాబు పర్యటన, ఆయన కార్యక్రమాల జాబితా యేయే కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు యేయే ప్రదేశాలను సందర్శిస్తారనే విషయమై పూర్తి సమాచారం సేకరిస్తారని అయినా చంద్రబాబు నాయుడు గారి కార్యక్రమంపై ఇంత ఉదాసీనత పనికి రాదని ఈ వ్యవహారం అంతా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహంతోటే జరుగుతుందని యావత్ రాష్ట్ర ప్రజానీకానికి అర్ధమౌతుందని వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత కార్యక్రమాలకే బద్రత లేకపోవడం అంటే ఇక రాష్ట్రంలో వై.సి.పీ గూండాలు రౌడీలు ఎలా పేట్రేగిపోతున్నారో రాష్ట్ర ప్రజలు అర్ధం చేసుకోవాలన్నారు పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే నేరమైనట్లు పేదవాడికి అన్నం తినే హక్కు లేదనట్లు ప్రభుత్వ విదానం ఉందని పేద ప్రజల ఓట్లపై గద్దెనెక్కిన జగన్ అదే పేదల నోటి దగ్గర అన్నాన్ని లాగేస్తున్నారని ఇది ఎంత మాత్రమూ క్షంతార్హం కాదని పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్లు ధ్వంసం చేయడం పేద ప్రజలకు వ్యతిరేఖంగా ప్రభుత్వము ప్రవర్తించడం పేదలు ఆకలి ఉసురు జగన్ ప్రభుత్వానికి శాపంగా మారి 2024 లో జగన్ సామ్రాజ్య పతనం జరుగుతుందని ఇకనైనా పోలీసులు తమ ఉదాసీనత స్వామి భక్తి విడిచిపెట్టి ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలకు అండగా నిలవాలని వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## సిరిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వంలో కొండేటి చిట్టిబాబు



అయినవిల్లి:ఆగష్టు 25 ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలంలోని సిరిపల్లి గ్రామ సచివాలయం పరిదిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు శ్రీ కొండేటి చిట్టిబాబు ఎంపీ శ్రీమతి శ్రీ చింతా అనురాధ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకంలో సక్రమముగా ప్రజలకు అందుతున్నవా లేవా అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి శ్రీ కుడుపూడి శాంతా వతి, హస్తకళ రాష్ట్ర చైర్మన్ కుడుపూడి సత్య శైలజ గారు, అయినవిల్లి జెడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు, స్థానిక ఎంపీటీసీ యడ్ల కిరణ్ బాబు, సొసైటీ చైర్మన్ మరియు జిల్లా పార్టీ సీనియర్ నాయకులు మట్టపర్తి రామారావు, గుత్తుల నాగబాబు, జిల్లా యస్సీ సెల్ కార్యదర్శి పేట్టాజగన్, యమ్ పి టి సి పచ్చిమాల సుబ్బారావు, గ్రామ పార్టీ కన్వీనర్ పి తాని వేంకటేశ్వర రావు, రెడ్డి రాజు, పచ్చిమాల శ్రీనివాసరావు, మట్టపర్తి కొండ బాబు, మండల పార్టీ సీనియర్ నాయకులుకుడుపూడి విద్యాసాగర్, ఆకులు రవికుమార్, మరియు మండల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సొసైటీ చైర్మన్, దేవస్థానం చైర్మన్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



నరసరావుపేట.ఆగస్టు 25.(ప్రజాపాలన ప్రతినిధి ): ఈనెల 26వ తేదీన సెయింట్ మదర్ థెరిస్సా గారి జయంతి సంధర్భంగా నరసరావుపేటలోని సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ నిర్వాహకులు,సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి,తెలుగు సేవా సమితి అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మరియు సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మిట్టపల్లి రమేష్,గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్,డా.నాగోతు ప్రకాశరావు,డా.సింగరాజు సాయికృష్ణ,రాయల శ్రీనివాసరావు,పాదర్తి ప్రసాద్,భాగవతుల లక్ష్మీ నారాయణ(దుర్గా బాబు)ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు నరసరావుపేటలోని ఏరియా ప్రభుత్వాసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు మరియు రోగులకు అనన్య హాస్పటల్స్ అధినేత డా.సింగరాజు సాయికృష్ణ సహాయ సహకారాలతో పండ్లు పంపిణీ చేశారు.పండ్లు పంపిణీ కార్యక్రమం అనంతరం డా.సాయికృష్ణ మాట్లాడుతూ సెయింట్ మదర్ థెరిస్సా జయంతి సంధర్భంగా నరసరావుపేట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని తము చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నరసరావుపేట ఏరియా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు,బాలింతలకు,గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టామని ఈ నెల 27వ తేదీ వరకు తమ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి,తెలుగు సేవా సమితి అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలి: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, ఆగస్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం తోకలపూడి గ్రామంలో ఇంటింటికీ తిరిగి గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటికి సుపరిపాలన అందించడమే లక్ష్యంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఆక్వా రైతులకు ఒకటిన్నర రూపాయలకే విద్యుత్ అందిస్తున్నామని, ప్రతి ఆక్వా రైతు కుటుంబానికి పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరో ప్రక్క అభివృద్ధి పనులు కూడా పెద్దఎత్తున చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు మేలు జరిగే విషయంలో ఎక్కడా రాజీపడకుండా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తోకలపూడి గ్రామంలో గ్రామ ప్రజల కోరిక మేరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరవల్లి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ గూడూరి ఓంకార్, గ్రామ పార్టీ అధ్యక్షులు వన్నెంరెడ్డి సుబ్రహ్మణ్యం, వీరవల్లి సత్యనారాయణ, పెచ్చేటి శ్రీరామచంద్రమూర్తి, గంధం కేశవ రావు, సూరిబాబు, శ్యాంబాబు, సర్పంచులు చికిలే మంగతాయారు, గడ్డం భారతి,, పాల లక్ష్మికుమారి, నూకల కనకారావు,, మానుకొండ ప్రదీప్, నాగరాజు, శ్రీనివాసరాజు ,గోపిరాజు, గొలగాని సత్యనారాయణ, కోడె యుగంధర్, ఏ.ఎస్ రాజు, కోయ తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## "హిందూ మతంపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర!




గోకవరం అగస్తు.25 ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా గోకవరం.స్థానిక గీతా మందిరం వద్ద సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ,అఖండ భారత దేశంలో ఆబాల గోపాలము అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే గణేష్ ఉత్సవాలపై ప్రభుత్వం ఆచరణలో కష్ట సాధ్యమైన ఆంక్షలు విధించడం చూస్తుంటే ఏదో విధంగా ఆంధ్ర రాష్ట్రంలో హిందూ ధర్మాన్ని నశింప చేయడమే ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యంలా కనిపిస్తుందని అన్నారు.భారతదేశానికి వలన వచ్చిన అన్య మతాల పండుగలకు,ప్రార్ధనలకు లేనటువంటి ఆంక్షలు కేవలం హిందూ సమాజం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే గణేష్ ఉత్సవాలపై విధించడం అనేది ఈ ప్రభుత్వానికి అన్యమతాలపై ఉన్న పక్షపాత వైఖరిని తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వానికి ఏ విధంగానూ ఒక్క రూపాయి కాసు కూడా ఇవ్వనటువంటి మతాలను ప్రచారం చేసే పాస్టర్లకు,చర్చిల నిర్మాణానికి నిధులు సమకూర్చుట యందు ఈ ప్రభుత్వం చూపే శ్రద్ధ, ప్రభుత్వానికి కోటానుకోట్ల రూపాయలు ఆదాయాన్నిచ్చే హిందూ దేవాలయ అభివృద్ధికి ఏమాత్రం చూపడం లేదని అన్నారు.హిందువుల మనోభావాలు గుర్తించి గణేష్ ఉత్సవాలపై విధించిన ఆంక్షలు ఎత్తివేయకపోతే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న హిందువులందరూ ఐక్యంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని అన్నారు

## అనకాపల్లిలో రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

ప్రజాపాలన ప్రతినిధి: అచ్యుతాపురం మండలం చోడపల్లి వద్ద రోడ్డు ప్రమాదం() జరిగింది. రోడ్డు దాటుతుండగా పాదచారుడు రమణని బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్?పై వెళ్తున్న గోపి, పాదచారుడు రమణ అక్కడికక్కడే మృతి చెందారు. రమణను ఢీకొట్టిన బైక్..పల్టీలు కొట్టడంతో గోపి అక్కడికక్కడే దుర్మణం చెందాడు. ఈ ప్రమాదంపై స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నం పెట్టే ' అన్నా క్యాంటీన్ ద్వంసం



గోకవరం ఆగస్టు 25. ప్రజా పాలన ప్రతినిధి : కుప్పంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో జనాధారణ చూసి ఓర్వలేక అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ ని , తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలు చింపి వేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు చేసిన వైసీపీ రౌడీలు.. గుండాలు ఖబర్దార్... భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్ హెచ్చరించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనపై ప్రజా వ్యతిరేకత ,తిరుగుబాటు స్పష్టంగా కనిపిస్తుందని, ఈ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రజాదరణ చూసి ఓర్వలేక దాడులు చేస్తుందని,. " అమ్మ పెట్టదు అడుక్కు తిన నీయదు" అన్నట్టు ఈ ప్రభుత్వం పెట్టదు మిగతావారు పెడితే ఓర్వదు. అంటే పేదవాడు కడుపునిండ డానికి గుప్పెడు అన్నం పెడుతుంటే ఆ అన్నం కాలుతో తన్నుతారా ! సిగ్గు!సిగ్గు! మీకు చేతకాని పని మా తెలుగుదేశం పార్టీ చేస్తుంటే అది చూసి జీర్ణించుకోలేక అన్నా క్యాంటీన్ ధ్వంసం చేసి, ఫ్లెక్సీలు చింపి ,టిడిపి కార్యకర్తల మీద దాడి చేసి ఉన్మాదుల్లా ప్రవర్తిస్తూ ఈ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుంది . మీ తాటాకు చప్పుల్లకు టిడిపి కార్యకర్తలు భయపడరని కుప్పంలో జరిగిన సంఘటనతో మీ పతనం ప్రారంభమైనట్లు మీరే స్వయంగా ఒప్పుకున్నట్లయ్యింది. కాస్త ఓపిక పట్టండి తిరిగి వడ్డీతో సహా ఇచ్చేస్తాం . జరిగిన సంఘటనపై పోలీసు వారు తన చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కుప్పం సంఘటనపై తీవ్ర నిరసనలు తెలియజేస్తామని భరత్ హెచ్చరించారు

## వినాయక చవితి విగ్రహాలకు అన్ని పర్మిషన్స్ తీసుకోవాలి

### పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్



పల్నాడు జిల్లా . నరసరావుపేట .ఆగస్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి): వినాయక చవితి పర్వదిన సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ .గురువారం విగ్రహాల ఏర్పాటు సమయంలో పాటించవలసిన నియమాలు గురించి ఎస్పి రవిశంకర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "వినాయక విగ్రహ ప్రతిష్ఠ/ పందిళ్ళు/మండపాలు" ఏర్పాటు చేసుకోవడానికి ముందస్తుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో %నూ% అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. "వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు/మండపాలు" ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి, వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి అందజేసి అనుమతి పొందవలెను. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా పోలీస్ వారికి తెలియజేయాలని అన్నారు. ప్రయివేట్ స్థలాలు, పంచాయతీ/ మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. వినాయక పందిళ్ళు గాని, విగ్రహాలను పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన రాకపోకలకు అంతరాయంగా పెట్టరాదు.ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించరాదు. అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖల వారి అనుమతి తప్పనిసరిగా తీసుకుని,వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు/మండపాలు వద్ద అగ్నిమాపక ఉపకరణాలలో భాగంగా ఇసుక మరియు నీటి క్యాన్లను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత చర్యలు తీసుకోవాలి. పందిళ్ళు/మండపాలు వద్ద శబ్ధకాలుష్య క్రమబద్దీకరణ మరియు నియంత్రణ నింబంధనలు-2000 ప్రకారం రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55, రాత్రి 45 డెసిబల్స్ కు మించకుండా ఉండే విధంగా చూస్తూ,ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలి.నిర్ణీత సమయం తర్వాత ఎటువంటి శబ్దయంత్రాలను ఉపయోగించరాదని అన్నారు. మండపాల వద్ద భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్గనైసింగ్ కమిటీ వారే చూసుకొనవలెను. విగ్రహాల ఊరేగింపు సమయంలో పాటించవలసిన నియమాలు. శాంతియుతంగా,ఇతర ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విగ్రహాల ఊరేగింపును చేపట్టాలి. ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాములు/రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్ల ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదని అన్నారు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు నిర్వహించరాదు, పెద్దపెద్ద శబ్దాలు వచ్చే డిజె బాక్సులు ఉపయోగించరాదు. ఇవి జరుగకుండా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. నిమర్జన ఊరేగింపుకు అనుమతించిన సమయం, నిమర్జనకు కేటాయించిన ప్రదేశం మరియు ఊరేగింపునకు కేటాయించిన మార్గము లాంటి నిబంధనలు ఖచ్చితంగా పాటించవలెను. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగాపై నియమ నిబంధనలు సూచించడం జరిగినది.వాటిని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని,ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి జి . బిందు మాధవ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని ఆకట్టుకున్న ఎగ్జిబిషన్



మచిలీపట్నం కలెక్టరేట్ : 25 ఆగస్టు ప్రజాపాలన:చేనేత వస్త్రాలు మన జీవన విధానంతో ముడిపడి ఉన్నాయని, అవి మన సంస్కృతిసాంప్రదాయాలను ఆధునిక వస్త్ర ప్రపంచంలో సైతం ప్రతిబింబిస్తున్నాయని ముఖ్యమంత్రిజగన్మోహనరెడ్డి అన్నారు.సభాస్థలి వద్ద ఏర్పాటుచేసిన చేనేత ఎగ్జిబిషన్ ను గురువారం ఉదయం ఆయన తొలుతసందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రదర్శనలో వివిధ చేనేత వస్త్రాలను ఆసక్తిగాపరిశీలించారు. ప్రజలు చేనేత అమ్మకాలు జరిపే షోరూంలలో కొనుగోలు చేస్తూ చేనేత రంగంఅభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. చేనేత వస్త్ర కళా ప్రదర్శన చేనేత వస్త్ర ప్రియులను ఖచ్చితంగాఆకట్టుకుంటుందన్నారు.తొలుత అయన పూర్వం నుండి వాడబడుతున్న చెక్క మగ్గాలను పరిశీలించారు. చాలామంది నేత కార్మికులు మగ్గాన్ని ఉపయోగిస్తారని ఇది దారాలను నేసినప్పుడు వాటిని గట్టిగాపట్టుకునే పరికరం అని, క్రాఫ్ట్ వీవర్ చేతితో పని చేస్తాడన్నారు, మగ్గం లేకుండా నేస్తాడు, కానీ చాలామంది నేత కార్మికులు హ్యాండ్ లూమ్ లేదా పవర్ లూమిని కల్గి ఉండి వీటిపై తుండ్లు, తువ్వాలు,చీరలు, పంచెలు, తలగుడ్డలు (పంజాబీల) నేస్తారని కొందరు మహిళలు ఆయనకు తెలిపారు. మరమగ్గాలను ఉపయోగించుటకు ప్రత్యేక శిక్షణ తీసుకోవాలని వీటి వాడకంలో ఇనుము అధికమనిదీనికి ఎక్కువ స్థలం అవసరం లేదని చెప్పారు. కంప్యూటరైజేడ్ జాకాడ్ హ్యాండ్లూమ్ పని తీరుగురించి ముఖ్యమంత్రి నిర్వాహకులను అడిగి తెలుసుకొన్నారు. చిప్ ఏర్పాటు ద్వారా మగ్గంపనిచేస్తుందని, కాలుతో తొక్కే అవసరం లేకుండా వీటిపై పట్టుచీరలు, శిల్కు తువ్వాళ్ళు, పట్టుపంచెలు, జరీతో కూడిన చీరలు, పంచెలు వంటివి నేస్తారని నేతన్నలు తెలిపారు.అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మెడికల్ అండ్ హెల్త్, ఫిషింగ్ హార్బర్,మచిలీపట్నం పోర్ట్ అభివృద్ధి ప్రస్తుత దశలను వివరిస్తూ ఉన్న ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించారు.తర్వాత రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారికా, హ్యాండ్లూమ్స్ అండ్టెక్స్టైల్స్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సునీత తదితరులు నేతన్ననేస్తం పథకం తాలూకా 20 మందిలబ్ధిదారులతో ఫోటో షూట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలంకారి నేపథ్యంతో కూడిన ఒకచిత్రపటాన్ని ముఖ్యమంత్రికి స్థానిక కలంకారీ కళాకారులు బహుకరించారు.

## వైసీపీని తరిమికొట్టే సమయం ఆసన్నమైంది: టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, ఆగష్టు 25, ప్రజాపాలన : రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలుతోందని, వైసీపీతీరు మారకుంటే, వైసీపీని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం కుప్పంలో అన్న క్యాంటీన్ పై ధ్వంసం, దాడిని ఆయన ఖండించారు. కుప్పంలో అన్నక్యాంటీన్ పై దాడిని, ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపు నిచ్చారు. అన్న క్యాంటీన్ను ధ్వంసం చేయడం దారుణమన్నారు. కుప్పంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందన్నారు. ప్రభుత్వం, పోలీసులు కుమ్మక్కై గొడవ లు సృష్టిస్తున్నారని ఆరోపించారు.కార్యకర్తలను రెచ్చగొట్టి, పోటీకార్యక్రమాలు చేయించడం సిగ్గుచేటన్నారు.వైసీపీనేతలు సిగ్గుంటే ప్రజాస్వామ్య యుతంగా పోరాడాలన్నారు. పేదలకు అన్నంపెట్టే అన్న క్యాంటీన్ను ధ్వంసం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు.పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లపై కక్ష సాధింపు ఎందుకని ప్రశ్నించారు. చంద్రబాబు పర్యటన అడ్డుకునే కుట్ర సిగ్గుచేటన్నారు. టీడీపీ కార్యకర్తలు తిరగబడితే, వైసిపి నాయకులెవరూ రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదన్నారు. వైసీపీ హైకమాండ్ డైరెక్షన్ లోనే కుట్ర జరిగిందని ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

## వైఎస్సార్ నేతన్న నేస్తం, నేతన్నలకు అండ: చీరాల ఎమ్మెల్యే కరణం.బలరామ్



చీరాల, ఆగష్టు 25, ప్రజాపాలన : చీరాల నేతన్నలకు , వైయస్సార్ నేతన్న నేస్తం పథకం అండగా నిలిచిందని, చీరాల ప్రాంతంలో నేత పనిపై ఆధారపడి, ప్రస్తుత పరిస్థితులలో ఇబ్బందులలో ఉన్న నేతన్నలకు చేయూతనివ్వటం హర్షణీయమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ఆనందం వ్యక్తం చేశారు. బాపట్ల కలెక్టర్ ఆఫీస్ నందు జరిగిన "నాలుగో విడత వైయస్సార్ నేతన్న నేస్తం" పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి, చీరాలఎమ్మెల్యే కరణంబలరామ్ హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బలరామ్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, సొంత మగ్గం ఉన్న ప్రతి నేతన్నకు సంవత్సరానికి 24వేల రూపాయలు ఇవ్వడం, సంతోషకరమైన పథకం అని, నేత న్న ఇంట్లో ఆనందాన్ని చూస్తున్నానంటూ, చీరాల నియోజకవర్గం తరపున, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి పంపిణీ చేశారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, నేతన్న నేస్తం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో రావులాపురంలో ఈ నెల 28న ప్రధమ ఉచిత మెడికల్ క్యాంప్



పల్నాడు జిల్లా . నరసరావుపేట. ఆగస్టు 25 (ప్రజా పాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా పోలీసువారి ఆధ్వర్యంలో ఈనెల 28వ తారీకు (ఆదివారం ) ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ తెలిపారు. బొల్లాపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రావులాపురం గ్రామంలో పోలీస్ మరియు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నరసరావుపేట మరియు వినుకొండ డాక్టర్ల సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించబోతున్నామని, ఈ ప్రధమ ఉచిత మెడికల్ క్యాంప్ ను పైలెట్ ప్రాజెక్ట్ గా జిల్లాలో ప్రారంభించబోతున్నరు. గురువారం పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్పి రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు మరింత చేరువై, వారికి సేవలందించే లక్ష్యంతో భవిష్యత్తులో జిల్లాలోని మరిన్ని గ్రామాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ ఆదివారం (ది.28.08.2022) ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందని, దీనిలో డాక్టర్లచే దాదాపు 24 రకాల రోగాలకు పరీక్షలు నిర్వహిస్తారని ఎస్పీ తెలిపారు. మారుమూల ప్రాంతమైన రావులాపురం గ్రామం మరియు పరిసర గ్రామాల ప్రజలు ఈ మెడికల్ క్యాంప్ నకు రావడానికి కొన్ని విద్యాసంస్థల వారి సహకారంతో రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని,అదే విధంగా దూరప్రాంతాల వారికి భోజన సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. స్థానిక ఎంపీపీ పాఠశాలను స్థానిక పోలీస్ అధికారులు మరియు నాయకులతో కలసి సందర్శించి,సమావేశం నిర్వహించి,ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణ కొరకు కావలసిన ఏర్పాట్లను చేయవలసిందిగా స్థానిక పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించినారు. పోలీస్ వారి ఆధ్వర్యంలో రావులాపురం గ్రామములో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, అన్ని వ్యాధులకు సంబంధించి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని కావున ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలిసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రావులాపురం నాయకులు మరియు గ్రామస్తులు ఎస్పీ ని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, మొదటసారిగా తమ గ్రామంలోకి జిల్లా పోలీస్ ఉన్నతాధికారి రావడం మాకు చాలా సంతోషంగా ఉందని,మా ఊరిని గుర్తించి జిల్లాలోనే ప్రథమంగా మా ఊరిలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించ తలపెట్టడం మా అదృష్టమని తెలిపారు.తదనంతరం పాఠశాలలోని ఆయా తరగతి గదులను పరిశీలించి,మెడికల్ క్యాంప్ ఏర్పాటుకు అనువుగా ఉండే గదులను ఎంపిక చేయాలని,వైద్యలకు,వారి సిబ్బందికి కావాల్సిన సౌకర్యాలన్నింటిని కల్పించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్పీ విజయభాస్కర్ రావు ,వినుకొండ ఏరియా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు %ఖ%. జగన్మోహన్ రెడ్డి ,వినుకొండ రూరల్,టౌన్ సీఐలు రమేష్ ,అశోక్ ,ఎంపీపీ బట్టి గురవయ్య ,బొల్లాపల్లి ఎస్సై బలరాం రెడ్డి ,ఎంపీపీ పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ పద్మావతి ,రావులాపురం గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు ఎన్. మన్నయ్య ,ఇతర అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కుప్పం పర్యటనలో వైసీపీ శ్రేణుల దాడులను తీవ్రంగా ఖండించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



గోకవరం ఆగస్టు 25 ప్రజాపాలన ప్రతినిధి: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జగ్గంపేట రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ శాంతి భద్రత విఘాతం కలిగిస్తూ ప్రభుత్వం కావాలనే అస్థిర పరిస్థితి సృష్టిస్తుంది అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో బాగంగా రెండో రోజు మాజీ సీఎం చంద్రబాబు పై వైసిపి గుండాలు దాడికి పాల్పడుతూ చంద్రబాబు పర్యటనకు అడుగడుగునా అడ్డం తగులుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న కూడా పోలీసులు నిమ్మకు నీడెత్తినట్లు వ్యవహరించుట శోచనీయం. చివరకు పేదలకు ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ చంద్రబాబు ప్రారంభించాల్సి ఉండగా దానిని పూర్తిగా ద్వంసం చేయడం చూస్తుంటే పేదల నోటి కాడి అన్నం తీయటం వీరికి వీళ్ళ అధినాయకత్వానికి వెన్నతో పెట్టిన విద్యలా అనిపిస్తుంది.నిన్నటి రోజు కుప్పం పర్యటనలో టీడీపీ ఫ్లెక్సీలను జెండాలను చించి చెల్లా చెదురుగా పడవేసి వైసీపీ ఫ్లెక్సీలు జెండాలను ఏర్పాటు చేయడం చూస్తుంటే ఇక వీరి పాలన కాలం చివరి దశకు చేరిందని గ్రహించి మరలా అధికారం లోకి వస్తమో రామో అనే తలంపుతో పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఇలాగే వ్యవహరిస్తే రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించే విధంగా టీడీపీ శ్రేణులు మరియు టీడీపీ పార్టీ పని చేస్తుందని హెచ్చరించారు. శాంతి భద్రతలను కాపాడలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చెయ్యాలని జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు.

## వినాయక చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరి

**కారంపూడి సిఐ జయకుమార్ ఎస్సై రామాంజనేయులు**





కారంపూడి.. ఆగస్టు 25... ప్రజాపాలన...ప్రతినిధి :వినాయక చవితి సందర్భంగా కారంపూడి మండల ప్రజలకు సీఐ జయ కుమార్ ఎస్సై రామాంజనేయులు సూచనలు తెలియజేశారు , విగ్రహ ప్రతిష్ట మండపాలు పందిళ్లు ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదుఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాములు/రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం,మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు.ఊరేగింపు సమయంలో పోలీసులు అనుమతిలేకుండావేషధారణలు, ఎక్కువ శబ్దము వచ్చే వాయిద్యాలు అనగా డి. జే.మొదలుగునవిఅనుమతించరాదు.పందిళ్ళవద్దమరియుఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు,అసభ్యనాట్యప్రదర్శనలుజరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి.పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా పై నియమ నిబంధనలు సూచించామని వాటిని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే తెలియ చేయాలనీ కారంపూడి సిఐ జయకుమార్ ఎస్సై రామాంజనేయులు తెలియజేశారు.

## నగర ప్రగతిపై జగన్ ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. 58వ డివిజన్ ఇందిరానాయక్ నగర్ లో రూ. 17.54 లక్షలతో యూజీడీ పైప్ లైన్ మరియు భరతమాతకాలనీలో రూ. 9.81 లక్షలతో చేపట్టిన 6 అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానికులతో కలిసి గురువారం ఆయన భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ 2019 కి ముందు విజయవాడ నగరానికి, ప్రస్తుత నగరానికి అభివృద్ధిలో ఎంతో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఒకే ప్రాంతంపై దృష్టి కేంద్రీకరించి, మిగతా ప్రాంతాలను పూర్తి నిర్లక్ష్యానికి గురిచేసిందని విమర్శించారు. నిర్ణీత కాలవ్యవధిలోగా అభివృద్ధి పనులన్నింటినీ పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే స్థానికులు సైతం ప్రగతి పనులలో భాగస్వాములై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని.. తద్వారా పనులు మరింత నాణ్యతతో పూర్తి చేసే అవకాశాలుంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో డీఈ (ఇంజనీరింగ్) గురునాథం, ఏఈ అరుణ్ కుమార్, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గంగంపాలెంలో గడపగడపకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం:ఎమ్మెల్యే జ్యోతుల సంటిబాబు



గోకవరం ఆగస్టు 25 ప్రజా పాలన ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు వైఎస్ఆర్ ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంద్రబాబు అన్నారు గురువారం మండలంలోని గంగంపాలెం ఠాగూర్ పాలెం గ్రామాలలో గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదని అని అడిగి తెలుసుకున్నారు వైయస్సార్ ప్రభుత్వం బడుగు బలహీన పేద వర్గాలకు సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని ఆయన అన్నారు ఎమ్మెల్యే చంటిబాబు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ వైస్ ఎంపీపీ మడికి మైనారు చింతల అనీలు గంగంపాలెం సర్పంచ్ దొడ్డి నాగేశ్వరరావు కసిరెడ్డి సతీష్ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## హరీష్ ను పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు గూడవల్లి హరీష్ అదే గ్రామంలో జగనన్న కాలనీలో పి.పుల్లయ్య అనే వ్యక్తి నిర్మిస్తున్న గృహానికి రాడ్ బెండింగ్ పని చేయుటకు గత శుక్రవారం హరీష్ వెళ్లారు , అని పనులు చేస్తుండగా ఇంటి పై నుంచి వెళ్లిన విద్యుత్ తీగలు తగలటం వలన షాక్కు గురై తీవ్ర గాయాలు అయిన అతనిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారని. కానీ అప్పుడు నుంచి సరైన వైద్యం జరగక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు గురువారంనాడు దళిత అభ్యుదయ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శీలం రాజు. మరియు పి.వి.రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోగులమూడి రాజు పలువురు నాయకులతో కలిసి హాస్పటల్ కు వెళ్లి హరీష ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పటల్ సూపర్నెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులతో విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడారు.హరీష్ కు ప్రభుత్వం నుంచి సాయం అందించాలని కోరారు. లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని రాజు అన్నారు



# ఫెయిలైంది పూరినా.. విజయ్ నా?



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ.. వెర్సటైల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ ల తొలి కలయికలో వచ్చిన మూవీ 'లైగర్'. మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ నేపథ్యంలో ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించారు. బాలీవుడ్ క్రేజీ ప్రొడ్యూసర్ కరణ్ జోహార్ సహ నిర్మాతగా వ్యవహరించిన ఈ మూవీ ఆగస్టు 25న గురువారం భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇంత వరకు ఏ సినిమాకు ప్రచారం చేయనంతగా విజయ్ దేవరకొండ ఈ మూవీ ప్రచారాన్ని తన భుజాలకెత్తుకుని దేశ వ్యాప్తంగా పర్యటించాడు. తన ఫ్యాన్స్ లో సరికొత్త జోష్ ని నింపుతూ క్షణం తీరిక లేకుండా టైట్ షెడ్యూల్ తో సినిమాని ప్రమోట్ చేశాడు. దాదాపు మూడేళ్లు ఈ మూవీ కోసం విజయ్ దేవరకొండ దర్శకుడు పూరి జగన్నాథ్ కష్టపడ్డారు. అఫ్ కోర్స్ ఈ మూవీ విషయంలో దర్శకుడు పూరి జగన్నాథ్ కంటే కఠోరంగా హీరో విజయ్ దేవరకొండ శ్రమించాడు. తన బాడీని ట్రాన్స్ ఫార్మ్ చేసుకున్న తీరు ప్రతీ ఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. రిలీజ్ కి ముందు బాయ్ కాట్ లైగర్ ట్రెండ్ ని కూడా ధీటుగా ఎదుర్కొని ఎవ్వడేమన్నా వినేది లేదంటూ విజయ్ దేవరకొండ బోల్డ్ కామెంట్ లతో సినిమాకు మరింత హైప్ ని తీసుకొచ్చాడు. మరి ఇన్ని అడ్డంకుల మధ్య గురువారం థియేటర్లలోకి వచ్చిన 'లైగర్' ఎలా వుంది. ఫ్యాన్స్ టాక్ ఏంటీ? .. సోషల్ మీడియా వేదికగా విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ ఎలా స్పందిస్తున్నారు?.. విజయ్ పెట్టిన ఎఫర్ట్ ఎలాంటి రిజల్ట్ ని అందించింది. ఈ మూవీ విషయంలో ఫెయిల్ అయింది ఎవరు? .. విజయ్ దేవరకొండ ఫెయిల్ అయ్యాడా? లేర వెర్సటైల్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న పూరి జగన్నాథ్ ఫెయిల్ అయ్యాడా? అన్నది ప్రస్తుతం నెట్టింట చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం థియేటర్లలోకి వచ్చిన 'లైగర్' ఫ్యాన్స్ ని తీవ్రంగా నిరాశకు గురిచేసింది. ట్రైలర్ రిలీజ్ టైమ్ లోనే ఈ మూవీ 'అమ్మానాన్న ఓ తమిళమ్మాయి' ఛాయలు కనిపిస్తున్నాయనే కామెంట్ లు బలంగా వినిపించాయి. ఇప్పుడు అదే నిజమని తేలింది. అమ్మానాన్న ఓ తమిళమ్మాయి సక్సెస్ కావడానికి ప్రధాన కారణం మదర్ సెంటిమెంట్.. హీరో హీరోయిన్ ల మధ్య సాగే రొమాంటిక్ ట్రాక్. కానీ 'లైగర్'లో ఈ రెండే ప్రధాన మైనస్ గా మారి సగటు ప్రేక్షకుడి హుషారుని నీరు గార్చాయి. ఈ సినిమా విషయంలో ప్రాణం పెట్టి పని చేసింది ఎవరైనా వున్నారా? అంటే అది కేవలం వన్ అండ్ ఓన్లీ విజయ్ దేవరకొండ మాత్రమే. బలమైన కథ లేకుండా పరమ రోటీన్ కథని పట్టుకుని పూరి జగన్నాథ్ సినిమాని నీరు గార్చేశాడని ఫ్యాన్స్ నెట్టింట ట్రోల్ చేస్తున్నారు. ఫ్యాన్స్ అన్నట్టుగా 'లైగర్'లో ఏ విషయంలోనూ పూర్తి మార్కు కనిపించలేదు. దీంతో సినిమా భారాన్నంతగా విజయ్ దేవరకొండ మోయాల్సి వచ్చింది. విజయ్ ఈ మూవీని స్టార్టింగ్ నుంచి తన భుజాలమీద ఎత్తుకుని మోసాడు. ప్రమోషన్స్ పరంగా ట్రోల్స్ పరంగా తనే రియాక్ట్ అవుతూ వచ్చాడు. ఏ విషయంలోనూ ఈ ప్రాజెక్ట్ ని నెగ్లెక్ట్ చేయకుండా దేశం మొత్తం తిరిగి ప్రమోట్ చేశాడు. 'లైగర్' పాత్ర కోసం బాడీ ట్రాన్స్ ఫర్మేషన్ కానీ.. ఇందు కోసం కఠోరంగా శ్రమించిన తీరు కానీ సినిమాలో పర్ ఫెక్ట్ గా కనిపించింది. అయితే కథా కథనాలు వీక్ గా వుండటంతో తను చేసిన శ్రమ మొత్తం వృధాగా మారిపోయింది. ఇక సినిమాలో పూరి మార్కు ఎక్కడా కనిపించలేదు. హీరో క్యారెక్టర్ నత్తి కావడంతో పూరి తన కలాన్ని ఝులిపించలేకపోయాడు. దీంతో సినిమా చూసిన వాళ్లంతా ట్విట్టర్ వేదికగా విజయ్ ఎఫర్ట్ పెట్టాడు కానీ పూరి మాత్రం చాలా దారుణంగా ఫెయిల్ అయ్యాడని కామెంట్ లు చేస్తున్నారు. నిజమే ఈ మూవీ విషయంలో మాత్రం పూరి 100% ఫెయిల్ అయ్యాడని చెప్పక తప్పదు. విజయ్ దేవరకొండ ప్రాణం పెట్టి మూడేళ్లు శ్రమిస్తే పూరి పేలవమైన కథతో అతని శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరుగా మార్చాడని ఫ్యాన్స్ నెట్టింట ట్రోల్ చేస్తున్నారు.

# మరో సంచలనానికి సామ్ సిద్ధమవుతోందా?



క్రేజీ హీరోయిన్ సమంత ఎక్కడా తగ్గేదిలే అంటూ అడుగులు వేస్తోంది. ఎలాంటి పాత్రలకైనా తాను సిద్ధం అంటూ మేకర్స్కి సిగ్నల్స్ ఇస్తోంది. పెళ్లికి ముందు ఎలాంటి జోరుని చూపించిందో చైతో పెళ్లి తరువాత కూడా తన జోరుని ఏ మాత్రం తగ్గించలేదు. చెప్పాలంటే విడాకుల తరువాత అగ్రెసీవ్ గా అడుగులు వేస్తూ గ్లామర్ పాత్రలకు కూడా తాను రెడీ అంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసి షాకిచ్చింది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2'తో సమంత చేసిన హంగామా అంతా ఇంతా కాదు. విడాకులకు ముందే నటించిన ఈ వెబ్ సిరీస్ ద్వారా దేశ వ్యాప్తంగా పాపులారిటీని దక్కించుకుంది. అంతే కాకుండా ఇందులో నటిగా ఎలాంటి బారియర్స్ పెట్టుకోకుండా నటించి సంచలనం సృష్టించింది. బోల్డ్ సన్నివేశాల్లోనూ యాక్షన్ సన్నివేశాల్లో నటించడంతో ఒక్కసారి సమంత 'ది ఫ్యామిలీ మ్యాన్ 2'తో టాక్ ఆఫ్ ది ఇండియా గా మారిం ది. రాజ్ నిడిమోరు కృష్ణ డీకె సంయుక్తంగా రూపొందించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' ఓటీటీ వరల్డ్ లో సంచలనం సృష్టించింది. ఈ సిరీస్ తో సమంత బాలీవుడ్ కు పరిచయం అయిన విషయం తెలిసిందే. దీంతో ఉత్తరాదిలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ని దక్కించుకుని వార్తల్లో నిలిచింది. అప్పటి వరకు స్టార్ హీరోయిన్ గా దక్షిణాదిలో ఓ వెలుగు వెలిగిన సమంతకు 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' నటిగా సరికొత్త ఇమేజ్ ని ఫేమ్ ని తెచ్చిపెట్టింది. తమిళనాట ఈ సిరీస్ వివాదం కావడం కూడా సమంతకు మరింతగా ప్లస్ అయి తనని మరింత పాపులర్ అయ్యేలా చేసింది. ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ గుణ శేఖర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న మైథలాజికల్ డ్రామా 'శాకుంతలం'. ఈ మూవీ షూటింగ్ పూర్తయి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మూవీ తరువాత సామ్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'యశోద'లో నటిస్తోంది. ఈ మూవీ కూడా ఈ ఏడాది ఆగస్టులో విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే అనివార్య కారణాల వల్ల అది కుదరలేదు. త్వరలోనే ఈ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. తెలుగు తమిళ భాషల్లో బైలింగ్వల్ మూవీని దీన్ని నిర్మించారు. ఇక విజయ్ దేవరకొండ తో కలిసి సామ్ 'ఖుషీ' మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా సామ్ మరో సంచలనానికి రెడీ అవుతున్నట్టుగా తెలుస్తోంది. 'ది ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్ ని తెరకెక్కించిన రాజ్ నిడిమోరు కృష్ణ డీకె త్వరలో మరో వెబ్ డ్రామాని తెరపైకి తీసుకురాబోతున్నారు. హాలీవుడ్ లో ప్రియాంకా చోప్రా నటించిన 'సిట్టాల్' అనే సిరీస్ ని భారతీయ భాషల్లో రీమేక్ చేయబోతున్నారు. ఇందులో వరుణ్ ధావన్ తో కలిసి సమంత నటించబోతోంది. యాక్షన్ ఘట్టాలకు అధిక ప్రాధాన్యం వున్న సిరీస్ కావడ్తో దీనికి సంబంధించిన శిక్షణని సామ్ ఇప్పటికే మొదలు పెట్టినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. అమెరికాకు చెందిన స్టంట్ మాస్టర్ నేతృత్వంలో దాదాపు మూడు నెలల పాటు శిక్షణ తీసుకోబోతోందట.

# ప్రభాస్ హోమ్ బ్యానర్ తమిళ సినిమా షురూ



తమిళ స్టార్ హీరో సూర్య మరియు యాక్షన్ చిత్రాల దర్శకుడు శివ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ వారు తమిళ్ లో ఒక సినిమాను నిర్మించబోతున్నట్లుగా ఇటీవలే వార్తలు వచ్చాయి. కేఈ జ్ఞానవేల్ రాజా ఈ సినిమాకు మరో నిర్మాతగా వ్యవహరించబోతున్నట్లుగా తెలుస్తోంది. సూర్య 42వ సినిమాగా ఈ సినిమా రూపొందుతుంది. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. సూర్య మరియు శివల కాంబోలో రూపొందుతున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించబోతున్నారు. తాజాగా జరిగిన సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంకు సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కూడా పాల్గొన్నాడు. ఈ సినిమా తో యూవీ క్రియేషన్స్ వారు తమిళ్ సినీ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇవ్వబోతున్న నేపథ్యంలో కచ్చితంగా మంచి బజ్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ కి హోం బ్యానర్ గా పేరు పడిపోయిన యూవీ క్రియేషన్స్ ఈ సినిమా తో తమిళనాట గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడం ఖాయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమిళ నాట విపరీతమైన ఈ క్రేజీ కాంబో మూవీ షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. రెగ్యులర్ షూటింగ్ ను కూడా వెంటనే మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో పలువురు తెలుగు సినిమా నిర్మాతలు ఇతర భాషల్లో సినిమాలను నిర్మించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దిల్ రాజు ఇప్పటికే విజయ్ తో ఒక సినిమాను మరియు శంకర్ తో మరో సినిమాను నిర్మిస్తున్న విషయం తెల్సిందే. ఇప్పుడు యూవీ క్రియేషన్స్ వారు కూడా తమిళ్ సినీ ఎంట్రీ ఇవ్వడంతో అక్కడ మన యొక్క సందడి మరియు సత్తా పెరిగినట్లు అవుతుందని టాలీవుడ్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఊరిస్తున్న మెగాస్టార్ మూడు ముక్కల ఆట!




మెగాస్టార్ చిరంజీవి ఇటీవల ఆచార్య సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తీవ్ర నిరాశ పరిచిన విషయం తెల్సిందే. ఆ సినిమా చిత్రీకరణ సమయం నుంచే భారీ అంచనాలను మోస్తూ వచ్చింది. తీరా సినిమా విడుదల అయిన తర్వాత బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడిన విషయం తెల్సిందే. ఆచార్య నిరాశ పర్చిన కూడా చిరంజీవి ప్రస్తుతం చేస్తున్న మూడు సినిమాలపై మెగా అభిమానుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ గాడ్ ఫాదర్.. వాల్తేరు వీరన్న మరియు భోళా శంకర్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యాడు. ఈ మూడు సినిమాలు ఇప్పటికే పూర్తి అయ్యి విడుదల అవ్వాల్సి ఉన్నా కూడా కరోనా వల్ల ఆలస్యం అయ్యాయి. ఇప్పుడు ఈ మూడు సినిమా లు కూడా మెగా అభిమానులను ఊరిస్తూ ఉన్నాయి. ఈ మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయం అనే నమ్మకంతో మెగా ఫ్యాన్స్ ఉన్నారు. ఈ మూడు సినిమాల విడుదల తేదీలు కూడా ఖరారు అయ్యాయి. మొదటగా గాడ్ ఫాదర్ ఈ దసరా సీజన్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 5వ తారీకు అంటూ అధికారికంగా విడుదల తేదీని ప్రకటించిన విషయం తెల్సిందే. మలయాళ సూపర్ హిట్ లూసీఫర్ కు రీమేక్ అయిన గాడ్ ఫాదర్ సినిమా టీజర్ ఇటీవల విడుదల అయ్యి సినిమాపై అంచనాలు పెంచేసింది. ఇక దసరా తర్వాత మరో పెద్ద సినిమా సీజన్ అయిన సంక్రాంతికి కూడా మెగా స్టార్ తన సినిమాను తీసుకు రాబోతున్నాడు. బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న వాల్తేరు వీరన్న సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. వాల్తేరు వీరన్న సినిమాను సంక్రాంతికి విడుదల చేయబోతునట్లుగా ఆ మధ్య యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటన చేశారు. ఇక వచ్చే సమ్మర్ లో ఏప్రిల్ నెలలో మెహర్ రమేష్ దర్శకత్వంలో రూపొందుతున్న భోళా శంకర్ సినిమాతో చిరంజీవి రాబోతున్నాడు. విడుదల తేదీ కూడా ఈ సినిమాకు ఫిక్స్ అయ్యింది. కనుక ఈ మూడు సినిమాలు మెగా అభిమానులకు పండుగ తీసుకు రావడం ఖాయం అంటున్నారు. దసరా.. సంక్రాంతి.. మరియు సమ్మర్ సినిమాలకు చాలా ప్రత్యేక రోజులు. ఆ ప్రత్యేక రోజుల్లో ఈ మూడు సినిమాలతో చిరంజీవి సందడి చేయబోతున్న నేపథ్యంలో మెగా అభిమానులకు ఫుల్ గా ఎంటర్ టైన్మెంట్ ఖాయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నాగార్జున "ది ఘోస్ట్" ట్రైలర్ రన్‌టైమ్ లాక్డ్!




కింగ్ నాగార్జున నటించిన ది ఘోస్ట్ అక్టోబర్ 5, 2022 న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేసారు మరియు అందులో భాగంగా ఈరోజు సాయంత్రం థియేట్రికల్ ట్రైలర్ ని రిలీజ్ చేయడానికి ప్లాన్ చేసారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ ట్రైలర్‌ను సాయంత్రం 05:04 గంటలకు డిజిటల్‌గా లాంచ్ చేయనున్నారు. తాజా సమాచారం ప్రకారం, ట్రైలర్ రన్‌టైమ్ 1 నిమిషం 55 సెకన్లు. మరియు ఇప్పటి వరకు విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ బాగా ఆకట్టుకోవడంతో ట్రైలర్‌పై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ట్రైలర్ ఇప్పటికే లైగర్ ప్రింట్‌లకు జోడించబడింది మరియు ఇది ఇంటర్వల్ సమయంలో ప్లే చేయబడుతుంది. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందించబడిన ఈ చిత్రం కి దర్శకుడు ప్రవీణ్ సత్తారు ఆకర్షణీయమైన కథాంశంతో ముందుకు వచ్చాడు. మునుపెన్నడూ లేని పాత్రలో స్టార్ యాక్టర్‌ని చూపించబోతున్నాడు. శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లు నిర్మిస్తున్న ఈ చిత్రంలో సోనాల్ చౌహాన్ కథానాయికగా నటిస్తోంది. ది ఘోస్ట్ చిత్రానికి భరత్ సౌరభ్ సంగీతం అందించారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com